ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -114 పేజీలు - 08 వెల - 04/- శనివారం 8 ఫిబ్రవరి 2025

# రెపోరేటు తగ్గింపు

**కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం**

**చాలాకాలం తరవాత రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు**

**వివరాలు వెల్లడించన ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా**



ముంబై,ఫిబ్రవరి7ఆంధ్ర ప్రగతి:
విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచుతూ వస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత రెపో రేటును తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరగా కొవిడ్ పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ తగ్గించింది. ఆ తర్వాత రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచే పక్రియను ప్రారంభించింది. అనంతరం 2023 మే నెల నుంచి కీలక రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చిన కేంద్ర బ్యాంకు.. తాజాగా 25 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఈ తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన తొలి పరపతి విధాన సమీక్ష ఇది. ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలోని కీలక అంశాలు ఇలావున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసే 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.4శాతం ఉంటుందని కేంద్ర బ్యాంకు అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.7శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం, మూడో క్వార్టర్‌లో 6.5శాతం, నాలుగో త్రైమాసికంలో 6.5శాతం ఉండొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.8శాతంగా ఉండొచ్చు. ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2శాతంగా నమోదవ్వొచ్చు.కమర్షియల్ బ్యాంకుల ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంది. బ్యాంకుల వద్ద సరిపడా ద్రవ్యలభ్యత ఉంది.

# స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికకు సహకరించండి

## నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీని కోరిన సీఎం

**నూతన సాంకేతికత ఆవిష్కరణలు అందించండి**

**రాష్ట్రంలో అవకాశాలు ఆకాంక్షలపై ప్రజంటేషన్**




**అమరావతి** ఫిబ్రవరి7ఆంధ్ర ప్రగతి:
వన్ ఫ్యామిలీ... వన్ ఏఐ ప్రొఫెషనల్ - వన్ ఎంట్రప్రెన్యూర్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని, దీనికి కేంద్ర సాయం అవసరమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీతో అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయాలనికి వచ్చిన సుమన్ బేరీకి... ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అవకాశాలను, అభివృద్ధి ఆకాంక్షలను ముఖ్యమంత్రి వివరించారు. ఆవిష్కరణలు - సాంకేతికత అందించడం, నూతన విధానాల అమలుకు తోడ్పడటంలో నీతి ఆయోగ్ సహకారాన్ని ఈ సందర్భంగా కోరారు. మిగతా2లో...

# 24 నుంచి ఎపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**ఉభయసభల్లో గవర్నర్ ప్రసంగం తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెడుతున్న మంత్రి కేశవ్**




అమరావతిఫిబ్రవరి7ఆంధ్ర ప్రగతి:
ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరగనున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తెరలేవనుంది. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. తొలిసారిగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలను మొత్తం 15 పని దినాల పాటు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉంది.

# ఎర్రచందనం ఒక అరుదైన జాతి

**దాని పరిరక్షణ చాలా ముఖ్యం**

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



**అమరావతి** ఫిబ్రవరి7ఆంధ్ర ప్రగతి: ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఎర్రచందనం సంరక్షణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. 195 ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో ఏపీ అటవీ శాఖ, రెడ్ శాండల్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని అన్నారు.మిగతాది 2లో...

# గ్యాస్ డెలివరీపై అధిక ధరలకు కట్టడి

**ఐదు కిలోమీటర్ల లోపు ఉచితం...**

**ఆ తర్వాత ఛార్జీలు**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు**

**పౌరసరఫరాల శాఖ కమిషనర్**



# వైసీపీలోకి మాజీ మంత్రి శైలజానాథ్

**శైలజానాథ్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగన్**

**జగన్ నాయకత్వంలో పని చేయడానికి సిద్ధంగా ఉన్నానన్న శైలజానాథ్**

**కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయడం లేదని విమర్శ**



**అమరావతి** ఫిబ్రవరి7ఆంధ్ర ప్రగతి:
కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ వైసీపీలో చేరారు. పార్టీ అధినేత జగన్ సమక్షంలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. శైలజానాథ్ కు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి జగన్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీడియాతో శైలజానాథ్ మాట్లాడుతూ... జగన్ నాయకత్వంలో పని చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రజల తరపున వైసీపీ పోరాడుతుందని అన్నారు. శైలజానాథ్ వైసీపీలో చేరిన సమయంలో ఆయనతో పాటు ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఇతర నేతలు ఉన్నారు.మిగతాది 2లో...

# 9 గంటల పాటు రామ్ గోపాల్ వర్మను ప్రశ్నించిన ప్రకాశం జిల్లా పోలీసులు



**సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల వ్యవహారం**

**ఒంగోలు రూరల్ పీఎస్ లో విచారించిన పోలీసులు**

**మరోసారి విచారణకు రావాలని సూచన**

**తాజాగా, వర్మకు నోటీసులు అందించిన సీఐడీ**

ఫిబ్రవరి7ఆంధ్ర ప్రగతి:) చంద్రబాబు, నారా లోకేశ్, పవన్ కల్యాణ్ లపై సోషల్ మీడియాలో ఫొటోలతో పోస్టులు పెట్టిన కేసులో సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ప్రకాశం జిల్లా పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ లో వర్మను దాదాపు 9 గంటల పాటు విచారించారు.మిగతాది 2లో...

# అబద్ధాలు చెప్పాలని విజయసాయిపై జగన్ ఒత్తిడి

**ఇదీ... జగన్ మోహన్ రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్: షర్మిల**

**ఇటీవల వైసీపీకి గుడ్ బై చెప్పిన విజయసాయిరెడ్డి**

**కొన్నిరోజుల కిందట షర్మిలతో భేటీ**

**విజయసాయిరెడ్డితో సమావేశంపై షర్మిల స్పందన**



**అమరావతి** ఫిబ్రవరి7ఆంధ్ర ప్రగతి:
ఇటీవలే వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి ఇంకా ఏ పార్టీలో చేరలేదు. తాను రాజకీయాలకు దూరం అని ప్రకటించినప్పటికీ, ఇటీవల ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలతో ఆయన భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజాగా, ఈ సమావేశంపై షర్మిల స్పందించారు..మిగతా 2లో...

# వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దాం

**: ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి** ఫిబ్రవరి7ఆంధ్ర ప్రగతి:
ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం.మిగతాది 2లో...

# స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికకు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)
ఏపీ ప్రతీ ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నెలకొల్పేందుకు, తద్వారా 42 వేల డాలర్ల తలసరి ఆదాయానికి అందరూ చేరుకునేలా ప్రయత్నిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. నీతి ఆయోగ్ మద్దతు ఉంటే రాష్ట్రం మరింత ముందుకు వెళ్తుందని... వికసిత్ భారత్ 2047 సాధనలో ఏపీ మోడల్ స్టేట్‌గా ఉంటుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేయగా, కేంద్రానికి %-% రాష్ట్రానికి ఇది అనుకూల సమయమని, అభివృద్ధికి ఎంతో ఆస్కారముందని... ఇందులో నీతి ఆయోగ్ భాగస్వామ్యం కూడా కచ్చితంగా ఉంటుందని సుమన్ బేరీ అన్నారు.

**సర్ణాంధ్ర-2047'పైనే ఫోకస్**

ఆర్థిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు, సుస్థిరత... ప్రధానాంశాలుగా స్వర్ణాంధ్ర-2047పై ప్రధానంగా దృష్టిపెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. మానవాభివృద్ధి-ఉత్తమ పాలన అంశాల్లో గ్లోబల్ లీడర్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. అయితే రాష్ట్రం కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోందని... అందులో ముఖ్యంగా రాష్ట్ర విభజన వల్ల రెండు రాష్ట్రాల మధ్య తలెత్తిన ఆర్థిక వివాదాలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం, రాష్ట్ర ఆదాయానికి గ్రోత్ ఇంజిన్ వంటి హైదరాబాద్‌ను కోల్పోవడం, ఏపీ పూర్తిగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కావడం, గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు మూలధన వ్యయంపై నిర్లక్ష్యం చూపడం, మౌలికవసతులను కల్పించకపోవడం... వంటివి ఉన్నాయని చెప్పారు.

**సవాళ్లు ఎదురైనా సాధిస్తాం**

పాలనలో పలు అడ్డంకులు తలెత్తినా రాష్ట్రానికి ఉన్న అనుకూలతలతో అన్ని విధాలా బలోపేతం చేసేందుకు శ్రమిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఏపీ దేశంలో 3వ అతిపెద్ద తీర ప్రాంతం కలిగి ఉండటం, పోర్టులు-రైల్వే-హైవేలతో అతిపెద్ద కనెక్టివిటీ, 3 ఇండస్ట్రియల్ కారిడార్లు, తూర్పు-ఆగ్నేయాసియాకు గేట్ వే కావడం, పునరుత్పాదకత విద్యుత్, డేటా టెక్నాలజీలో పెట్టుబడులను ఆకర్షించడం ఏపీకి ప్రధాన సానుకూలాంశాలుగా తెలిపారు.

**రాష్ట్రంలో 3 గ్రోత్ హబ్‌లు**

దేశంలోని 4 గ్రోత్ హబ్‌లో ఒకటిగా ఉన్న విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)తో పాటు తిరుపతి - అమరావతిని రీజినల్ గ్రోత్ హబ్‌లుగా మలిచేందుకు నీతి ఆయోగ్ సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. బ్లూ ఎకానమీ, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ డెవలప్మెంట్... గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని అన్నారు. డేటా సేకరణ, బెస్ట్ ప్రాక్టీసెస్, స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్స్, ప్రైవేట్ పెట్టుబడులను ఆకట్టుకోవడం, ఎఫ్‌డీఐ, రిసోర్స్ మొబిలైజేషన్ తదితర విషయాల్లోనూ నీతి ఆయోగ్ కీలకపాత్ర పోషించాలనే ఆకాంక్షను ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రతి మూడు నెలకు సమీక్ష చేయాలన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, స్కిల్లింగ్ హబ్స్, స్మార్ట్ సిటీలు, మౌలిక వసతుల బలోపేతంలో ఏపీ ప్రభుత్వం - నీతి ఆయోగ్ కలిసి పనిచేయాలని ప్రతిపాదించారు. ఏపీ తీసుకున్న కీలక కార్యక్రమాలైన నదుల అనుసంధానం, పీ4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన, 2047 విజన్‌లోని పది ప్రధాన సూత్రాల అమలుకు నీతి ఆయోగ్ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 3 సీ పోర్టులు, 3 ఎయిర్ పోర్టులు ఉన్న తిరుపతి-చెన్నయ్-నెల్లూరును ట్రై సిటీగా తీర్చిదిద్దితే ఆ ప్రాంతం అభివృద్ధిలో దూసుకువెళ్తుందని అన్నారు.

## ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యం

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)
అక్రమ స్మగ్లింగ్ చేస్తున్న 8 మంది నేరస్తులను పట్టుకున్న అధికారులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్‌తో ఎంతో విలువైన సహజ సంపదను అధికారులు రక్షించారని చెప్పారు. అధికారుల తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో మీ అంకితభావం, వేగవంతమైన చర్యలు తీసుకున్న అధికారులను అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్యప్రాణులు, అటవీ నేరాలను అరికట్టేందుకు చేస్తున్న అన్ని ప్రయత్నాలకు అండగా నిలుస్తోందని ప్రశంసించారు. ఈ విజయం భవిష్యత్ తరాల వారికి మన అడవులను సంరక్షించేలా చేస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

.............................................................................

## 24 నుంచి ఎపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)
మొదటి రోజు బీఏసీ సమావేశం తర్వాత సభ జరిగే రోజుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఫిబ్రవరి 28న బ్జడెట్ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. సాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని తాను విశ్వసిస్తానని అన్నారు. ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రుల ర్యాంకులపై గురువారం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే తమ ఆలోచనగా పేర్కొన్నారు. అందులో భాగంగాన్నే ÷ళ్లై క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చామని తెలిపారు. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదన్నారు. ఎవరినీ తక్కువ చేయడానికి కాదని సీఎం స్పష్టం చేశారు. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా క్యాబినెట్ సహచర మంత్రులమంతా పనిచేస్తున్నాం. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాం. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలమని, ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

## 9 గంటల పాటు రామ్ గోపాల్ వర్మను ప్రశ్నించిన ప్రకాశం జిల్లా పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)
సీఐ శ్రీకాంత్ బాబు... వర్మను పలు అంశాలపై ప్రశ్నించారు. విచారణ ముగిసిన అనంతరం... మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని వర్మకు పోలీసులు స్పష్టం చేశారు. సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో అటు సీఐడీ పోలీసులు కూడా వర్మకు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 10వ తేదీన గుంటూరులోని సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇవాళ ఒంగోలు వచ్చిన సీఐడీ పోలీసులు... వర్మకు నోటీసులు అందించారు. గతేడాది నవంబరు 29న నమోదైన కేసులో సీఐడీ పోలీసులు ఈ మేరకు నోటీసులు జారీ చేశారు. సోషల్ మీడియాలో వర్మ పెట్టిన పోస్టులు, ఆ పోస్టుల్లో ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని తెలుగు యువత ప్రతినిధి బండారు వంశీకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వర్మ కులాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టారని పేర్కొన్నారు.

## వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దాం

**(మొదటి పేజీ తరువాయి)** పించన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే...మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప...విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్ తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను.

## వైసీపీలోకి మాజీ మంత్రి శైలజానాథ్

**(మొదటి పేజీ తరువాయి)** శైలజానాథ్ తో పాటు వచ్చిన వారిని జగన్ ఆప్యాయంగా పలకరించారు.అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నుంచి 2004, 2009లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా శైలజానాథ్ గెలుపొందారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా పని చేశారు. 2022లో ఏపీసీసీ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు.

# గ్యాస్ డెలివరీపై అధిక ధరలకు కట్టడి

**ఐదు కిలోమీటర్ల లోపు ఉచితం...**

**ఆ తర్వాత ఛార్జీలు**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు**

**పౌరసరఫరాల శాఖ కమిషనర్**



**అమరావతి** ఫిబ్రవరి7ఆంధ్ర ప్రగతి:
ఏపీలో గ్యాస్ సిలెండర్ డెలివరీ ఛార్జీలపై విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.వీటి ప్రకారం మొదటి ఐదు కిలోమీటర్ల వరకూ ఎలాంటి ఛార్జీలు వసూలు చేయకూడదు.ఏపీలో ఎల్పీజీ గ్యాస్ సిలెండర్ డెలివరీ ఛార్జీల వసూలు వ్యవహారంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.గ్యాస్ డీలర్లు వినియోగదారుల్ని డెలివరీ ఛార్జీల పేరుతో దోచుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే ఆరోపణల సందర్భంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో గ్యాస్ సిలెండర్ డెలివరీ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం తాజాగా ఛార్జీల్ని నిర్ణయించింది.ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు.దీని ప్రకారం గ్యాస్ ఏజెన్సీ నుంచి ఐదు కిలోమీటర్ల దూరం వరకూ ఎలాంటి ఛార్జీలు వసూలు చేయకూడదు.ఐదు కిలోమీటర్ల నుంచి 15కిలోమీటర్ల వరకూ దూరానికి కేవలం రూ.20 మాత్రమే ఛార్జీలు వసూలు చేయాలి.గ్యాస్ ఏజెన్సీ నుంచి రూ.15 కిలోమీటర్లు దాటితే మాత్రం సిలెండర్ కు రూ.30వసూలు చేసుకునే అవకాశం కల్పించారు.సిలెండర్ డెలివరీ చేసే బాయ్ లు రవాణా పరిధిలో నివాసం ఉన్నా కూడా డెలివరీ కోసం అదనపు రుసుము వసూలు చేస్తున్నారని,తరచూ ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. అందువల్ల సిలెండర్ డెలివరీ కోసం ప్రభుత్వం నిర్ణీత రుసుములు నిర్ణయించినట్లు పేర్కొన్నారు.అలాగే వినియోగదారులకు ప్రత్యేక సూచనలు కూడా చేశారు.వీటి ప్రకారం ఇకపై వినియోగదారులు సిలెండర్ రసీదులో ఉన్న రేటు మాత్రమే చెల్లించాలి.ఐదు కిలోమీటర్ల లోపు ఎలాంటి అదనపు మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ పైన మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ఛార్జీలు చెల్లించాలని సూచించారు. డెలివరీ బాయ్ ప్రభుత్వం అనుమతించిన దాని కంటే ఎక్కువ రుసుము వసూలు చేస్తే సంబంధించి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు,జిల్లా పౌరసరఫరాల అధికారి,సేల్స్ అధికారులకు తగు ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ సూచించారు.డెలివరీ బాయ్స్ అధిక ఛార్జీలు అధికంగా వసూలు చేస్తే ప్రజలు మండల సమాచార కేంద్రం లేదా జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి,ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ రిలేషన్ జాయింట్ సెక్రెటరీ,పి.ఆర్.దాసరి సురేష్,సెల్ : 9133366449,టోల్ ఫ్రీ ద్వారా 1967,ఆయిల్ కంపెనీ టోల్ ఫ్రీ నంబర్ 18002335553కు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.అలా వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి కఠినచర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

# అబద్ధాలు చెప్పాలని విజయసాయిపై జగన్ ఒత్తిడి

(మొదటి పేజీ తరువాయి)
విజయసాయిరెడ్డితో చాలా విషయాలు మాట్లాడామని ఆమె పేర్కొన్నారు. జగన్ వల్ల పడిన ఇబ్బందులను ఆయన చెప్పారని వెల్లడించారు. ఆయన ఏం చెప్పారనే దాని కంటే... నా బిడ్డలకు సంబంధించిన విషయం మాత్రం నేను చెబుతా అని షర్మిల స్పష్టం చేశారు. షేర్లు తనకే చెందాలంటూ నా పైనా, నా తల్లి పైనా కేసు వేశారని జగన్ పై ఆరోపణలు చేశారు. "అందుకే నాడు వైఎస్సార్ ఏమన్నారో ఆ విషయాలనే నేను చెప్పాల్సి వచ్చింది. కానీ విజయసాయిరెడ్డితో జగనే ప్రెస్ మీట్ పెట్టించి నా మాటలు అబద్ధాలు అని చెప్పించారు. కొంచెం టైమ్ ఇవ్వండి సర్... నేను కూడా కొంచెం ఆలోచించుకోవాలి అని విజయసాయిరెడ్డి చెప్పినా జగన్ ఒప్పుకోలేదట. ఆ తర్వాత సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాటలు అబద్ధమని అమ్మ విజయమ్మ లేఖ రాసి చెప్పారు. ఆ తర్వాత కూడా విజయసాయిరెడ్డిపై జగన్ ఒత్తిడి తెచ్చారంట. విజయసాయిరెడ్డి అందుకు అంగీకరించకపోతే సుబ్బారెడ్డితో మాట్లాడించారు.
వైఎస్సార్ బిడ్డ, తోడబుట్టిన చెల్లి అని కూడా చూడకుండా జగన్ దిగజారిపోయారు... నా క్యారెక్టర్ గురించి నీచంగా మాట్లాడించారు. క్యారెక్టర్ గురించి ఇటీవల కొత్త ఫిలాసఫీ చెప్పిన జగన్... క్యారెక్టర్ అనే పదానికి అర్థం ఏంటో మరిచిపోయారు. తన క్యారెక్టర్ ఏంటో జగనే ఆలోచన చేయాలి.వైఎస్సార్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిరెడ్డిపై ఒత్తిడి తెచ్చారు. విజయమ్మ గారికి అన్నీ తెలుసు... నేను అబద్ధాలు చెప్పిన విషయం ఆమె గుర్తిస్తుంది... పరువు పోతుంది... వదిలేయండి అన్నా జగన్ ఊరుకోలేదు. ఏ అబద్ధాలు ఎలా చెప్పాలో జగన్ 40 నిమిషాలు డిక్టేట్ చేస్తే విజయసాయిరెడ్డి రాసుకున్నారంట... ఏ అబద్ధాన్ని ఎంత అందంగా చెప్పాలి అని ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి డిక్టేషన్ ఇచ్చారట... ఇదీ, జగన్ మోహన్ రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్! మేనకోడలు, మేనల్లుడి ఆస్తులు కాజేయాలని కుట్రలు చేసిన వ్యక్తి జగన్. జగన్ నైజం ఎలాంటిదో నేను పూర్తిగా అర్థం చేసుకున్నాను కాబట్టి... విజయసాయిరెడ్డి చెప్పిన మాటలు నాకు ఆశ్చర్యం కలిగించలేదు. రాజశేఖర్ రెడ్డి కొడుకై ఉండి జగన్ ఇంతలా క్యారెక్టర్ దిగజార్చుకోవడం అవసరమా అనిపించింది. ఇద్దరు బిడ్డలకు ఆస్తుల్లో సమానమైన వాటా ఉండాలని జగన్ కు, ఆయన భార్యకు తెలిసిన విషయమే. సొంత తల్లిపైనే కేసు పెట్టారు. జగన్, ఆయన భార్య బైబిల్ ముందు పెట్టుకుని వారి క్యారెక్టర్ ఏంటో, ఎంత దిగజారిపోయారో ఆత్మపరిశీలన చేసుకోవాలి" అంటూ షర్మిల వ్యాఖ్యానించారు.

# సైకో మారడమే జగన్ 2.0 : మంత్రి సంధ్యారాణి

### జగన్ గుర్తించి తెలుసు కనుకనే వైఎస్ షర్మిల్, విజయలక్ష్మి దూరంగా ఉన్నారు



**అమరావతి** ఫిబ్రవరి7ఆంధ్ర ప్రగతి: సైకో జగన్‌గా మారడమే జగన్ 2.0 అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి విమర్శించారు. శవం లేస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఆరోపించారు. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల ఆయుష్షు గట్టిది కాబట్టే జగన్‌కు దూరంగా ఉంటున్నారని చెప్పారు. జగన్ తీరు మారకుంటే.. ప్రజలే జగన్‌ను ఏపీ నుంచి బయటకు గెంటుతారని అన్నారు. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టిడించే పరిస్థితిని.. జగన్‌రెడ్డి తెచ్చుకోవద్దని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హెచ్చరించారు. ఆత్మలతో మాట్లాడే జగన్ మానసిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని విమర్శించారు. లండన్‌లో తెచ్చుకున్న మందులు పని చేయట్లేదని జగన్ మానసిక పరిస్థితి చూస్తే అర్థమవుతోందని అన్నారు. జగన్ మానసిక పరిస్థితికి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి తాను సిఫార్సు చేస్తానని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్‌కు చూపించుకోవాలని హితవు పలికారు. అబద్ధాల్లో ఆస్కార్ పొందే సైకో జగన్మోహన్ రెడ్డి అని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని జగన్‌ను ప్రజలు ఎన్నుకుంటే... అసెంబ్లీకి ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. జగన్‌కు పిచ్చి ఏ స్థాయిలో ముదిరిందో అర్థమవుతోందన్నారు. ఐదేళ్లు అసభ్యంగా మాట్లాడిన జగన్ నోట నీతులు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. జగన్‌కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు, ఇంగ్లీషులో అర్థం తెలీదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దం కిలో 56 మందికి రూ.77 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. జగన్ ఐసీయూలో పెట్టిన ఆరోగ్యశ్రీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊపిరి పోసిందని చెప్పారు. జగన్ 1.0కే ప్రజలు బెంబేలెత్తి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. జగన్ 2.0 ఎంత దారుణంగా ఉంటుందో అని ప్రజలు ఆయనకు ఎదురు దండాలు పెడుతున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లతో అయినా జగన్ రెడ్డి యుద్ధం చేయాలని చెప్పారు. పిరికి వాడిలా అసెంబ్లీలో మైకు ఇవ్వడం లేదని జగన్ కుంటి సాకులు చెబుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.

# తమిళనాట బీజేపీ ప్లాన్ బీ

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉంది.. కానీ అక్కడ అప్పుడే రాజకీయం రసవత్తరంగా మారింది. గత ఎన్నికల్లో తమిళనాడులో పాగా వేసేందుకు వేసిన స్కెచ్ పనిచేయక పోవడంతో ఈ సారి నయా స్కెచ్‌తో బీజేపీ ముందుకు వెళుతోందన్న చర్చ మొదలైంది. డిఎంకేని గద్దె దించడమే లక్ష్యంగా.. అయితే నేరుగా లేదంటే ఇండైరెక్ట్‌గా కొట్టేందుకు కమలనాథులు ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. డీఎంకేని గద్దె దించేందుకు అవసరమైతే ప్లాన్ బీని కూడా బీజేపీ సిద్ధం చేసుకుందన్న టాక్ వినిపిస్తోంది.

తమిళనాడులో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతుంటాయి. 2021లో అసెంబ్లీ ఎన్నికలు జరగగా రెండున్నర ఏళ్ల తర్వాత గత ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. అధికారంలో ఉన్న పార్టీకి ఎంపీ సీట్లు అనుకూలంగా కొన్ని సార్లు, ప్రతిపక్షం కూటమికి అనుకూలంగా పలు సందర్భాల్లో తీర్పునిచ్చిన పరిస్థితి ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉన్నట్లు కనిపించినా.. అంచనాలను మించి అధికార డీఎంకే స్వీప్ చేసేసింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పాటు.. లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాట సత్తా చాటాలని బిజెపి చేసిన రెండు ప్రయత్నాలు ఫలించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే, బీజేపీ రెండూ కలిసి పోటీ చేయగా.. రెండు పార్టీలకూ ఈ పొత్తు నష్టమే కలిగించింది. బీజేపీతో పొత్తు కారణంగానే తాము తీవ్రంగా నష్టపోయినట్లు అన్నాడీఎంకే చీఫ్, మాజీ సీఎం పళనిస్వామి బహిరంగ వ్యాఖ్యలు చేశారు.

దీంతో 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రత్యేక కూటమి ఏర్పాటు చేసి బరిలోకి వెళ్లినా ఫలితం దక్కలేదు. దేశంలో ఎక్కడా లేని విధంగా శతాధిక పార్టీలు ఉన్నాయి తమిళనాట.. ఒక్కో కూటమిలో పదికి పైగా పార్టీలు ఉండడం సర్వసాధారణం. మినిమిమ్ ఐదు పార్టీలు కూడా కలిసి కూటమిగా ఎన్నికల బరిలో తలపడుతుంటాయి. ఎన్నికలన్నాక కూటములు.. కూటమి అన్నాక పార్టీలు ఉండడం సహజం.. అనేక ఈక్వేషన్స్ తో మరిన్ని పార్టీలతో కలిసి వెళ్ళక తప్పదు ఒక్కోసారి.. తమిళనాట ఒక్కసారి కాదు దశాబ్దాలుగా ఇదే జరుగుతోంది. తమిళనాట పార్టీల పేర్లలో ద్రవిడ అన్న పదం సెంటిమెంట్ గా ఉంటుంది. ఒకప్పుడు ద్రవిడ వాదం బలంగా ఉన్న తమిళనాట రాజకీయ పార్టీలు ఇప్పుడు కూడా తమ అవసరాల కోసం ఆ సెంటిమెంట్‌నే కొనసాగిస్తున్నాయి. దశాబ్దాల పాటు కరుణానిధి నేతృత్వంలో నడిచిన డీఎంకే, జయలలిత లీడ్ చేసిన అన్నాడిఎంకే, ఆ తర్వాత ఆ ఇద్దరు లేని ఆ పార్టీలు కూడా పొత్తులతో



కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలోకి దిగిన పరిస్థితి. రాజకీయంగా కాస్త విభిన్నమైన పరిస్థితి ఉన్న తమిళనాడులో గట్టిగా కొట్టాలనేది బిజెపిని చాలా కాలం నుంచి ఊరిస్తోంది. 2014 లో కన్యాకుమారి ఒక్క స్థానంలో గెలిచింది. అయితే 2019లో బోణి కూడా కొట్టలేకపోయింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో బిజెపి విజయం సాధించింది. ఆతర్వాత బిజెపి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టింది. ఐపీఎస్ అధికారి అన్నామలై వి.ఆర్.ఎస్ తీసుకుని పార్టీని లీడ్ చేస్తున్నారు. ద్రవిడ వాదం బూచిగా చూపించి రాజకీయం చేస్తున్నాయి అంటూ ద్రవిడ వాద పార్టీలపై పోరాటం, హిందూత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అన్నామలై సక్సెస్ అయ్యారన్న డిస్కషన్ జరిగినా సీట్లు మాత్రం రాబట్టలేకపోయింది. దీంతో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గట్టిగా కొట్టాలి అనేది బిజెపి ప్లాన్.. ఇటీవలి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 10 శాతం, ఎడిఎంకె కు 20 శాతం ఓట్లు వచ్చాయి.. తాజాగా నటుడు విజయ్ స్థాపించిన టీవీకేని కలుపుకుని కూటమిగా ముందుకు వెళ్లాలని బిజెపి భావిస్తోంది. అలాగే వన్నియార్ సామాజిక వర్గం ఓట్లు అధికంగా కలిగిన పీఎంకెతో పాటు మరికొన్ని పార్టీలతో జాతకట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఒకవేళ 2021లో బిజెపి %-% అన్నాడీఎంకే అలయన్స్ ఫెయిల్ అవడం ఉదాహరణగా చూస్తే మాత్రం ఈసారి ఆ కలయిక మంచిది కాదన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు బిజెపి ప్లాన్ బి వ్యూహాన్ని అనుసరిస్తున్నట్టు తెలుస్తోంది. డీఎంకేకి వ్యతిరేకంగా ఒక బలమైన కూటమిని ఏర్పాటు చేసి తద్వారా అధికారంలోకి ఆ కూటమిని తీసుకురావాలనేది ఆలోచన.. అయితే ఆ కూటమిలో బిజెపి ఉండదు. డీఎంకే, అన్నాడీఎంకే కూటములకు దూరంగా ఉండే పార్టీలతో జతకట్టి బీజేపీ బరిలో నిలిచి.. నటుడు విజయ్ టీవీకే పార్టీతో పాటు అన్నాడిఎంకేలో మూడుగా విడిపోయిన పళనిస్వామి, పన్నీరు సెల్వం, శశికళ అందరిని ఏకతాటిపైకి తెచ్చి బలమైన సామాజిక వర్గం ఓట్లు అధికంగా కలిగిన పార్టీలకు కూటముగా ఏర్పాటు చేసి డీఎంకే అధికారంలోకి రాకుండా చూడొచ్చన్న ఆలోచనలో కూడా బీజేపీ ఉన్నట్లు తెలుస్తోంది. తద్వారా బిజెపి నేరుగా అధికారంలోకి రాకపోయినా ఆ తర్వాత వచ్చే 2029 పార్లమెంట్ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి అధికారంలో ఉంటే తమకు కలిసి వస్తుందన్న లోతైన వ్యూహంలో బీజేపీ ఉన్నట్టు ఆ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ కూటమితో కలిసి దశాబ్దాలుగా రాజకీయం చేస్తున్న డిఎంకే.. బిజెపికి ఎప్పుడూ వ్యతిరేకంగానే ఉంటుంది. గతంలో కూడా జయలలిత బిజెపికి బీ టీం అన్నట్లుగా వ్యవహరించారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకే కాకుండా అన్నాడీఎంకే తమిళనాడులో అధికారంలోకి వస్తే పరోక్షంగా అది తమకు కలిసి వచ్చే అంశంగానే బిజెపి భావిస్తూ వ్యూహంతో ముందుకు వెళుతున్నట్టు తాజా పరిణామాలు చెబుతున్నాయి.

# రాతపూర్వకంగా స్పందిస్తాం

**న్యూఢిల్లీ:** మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే స్పందించింది. రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలు, సూచనలను తాము గౌరవిస్తామని, దేశవ్యాప్తంగా ఒకేలా తామూ అనుసరించిన విధానపరమైన అంశాలతో త్వరలోనే లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తామని తెలిపింది.

**రాహుల్ ఏమన్నారు?**

మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ శుక్రవారంనాడు మీడియా సమావేశంలో ఆరోపించారు. శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాహుల్ మాట్లాడుతూ, విపక్ష పార్టీలన్నీ కలిసి మహారాష్ట్ర ఎన్నికల్లో పోరాడాయని, ఈ ఎన్నికలకు సంబంధించి కొంత సమాచారం మీడియా దృష్టికి తెస్తున్నమని అన్నారు. ఓటర్లు, ఓటర్ల జాబితాను తాము



సమగ్రమంగా అధ్యయనం చేశాయమని, పలు అవకతకవలు జరిగినట్టు కనుగొన్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరిగాయని, ఈ 5 నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా, కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్ల జనాభా కంటే మహారాష్ట్రలో ఎక్కువ ఓటర్లు ఎలా వచ్చారని ప్రశ్నించారు. మహారాష్ట్రలో అకస్మాత్తుగా కొత్త ఓటర్లను సృష్టించారని ఆరోపించారు. తాము పదేపదే ఈసీకి విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదన్నారు.

మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలు తమకు ఇవ్వాలని ఈసీని కోరినట్టు రాహుల్ చెప్పారు. తద్వారా కొత్తగా చేసిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా అర్థమవుతుందన్నారు. ఎంత మందిన ఒక బూత్ నుంచి మరో బూత్‌కు ఎందుకు బదిలీ చేశారో, ఎంతమది ఓటర్లను తొలగించారనే తెలుస్తుందని చెప్పారు. ముఖ్యంగా దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన చాలా మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం, వేరే బూత్‌లకు బదిలీ చేయడం చేశారని రాహుల్ ఆరోపించారు. తాము పదేపదే దీనిపై ఈసీకి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. ఏదో తప్పిదం జరగడమే ఈసీ స్పందించకపోవడానికి ఏకైక కారణమని ఆరోపించారు. తాను ఎలాంటి ఆరోపణలు చేయడం లేదని, స్పష్టంగా గణాంకాలు మీడియా ముందుంచుతున్నానని అన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ముందు హైడ్రామా

ఫలితాలు కూడా రాబోతున్నాయ్! ఈ చిన్న గ్యాప్‌లోనూ ఢిల్లీ దద్దరిల్లుతోంది. ఒకరిపై మరొకరు విమర్శలతో విరుచుకుపడుతున్నారు. తీవ్ర ఆరోపణలకూ దిగుతున్నారు. ఇక తాజాగా ఢిల్లీలో నడుస్తున్న హైడ్రామా ఫలితాలపై ఇంకాస్త ఆసక్తిని పెంచాయి. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ముందు శుక్రవారం హైడ్రామా కొనసాగుతోంది. తమ ఎమ్మెల్యే అభ్యర్థులను బీజేపీ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందనే ఆప్ ఆరోపణలు కాకరేపాయి. 16 మంది ఆప్ అభ్యర్థులను కొనుగోలు చేసేందుకు.. బీజేపీ ఆఫర్ చేసిందని.. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు పలువురు నేతలు ఆరోపించారు. దాంతో.. నిగ్గుదేల్చాలని బీజేపీ డిమాండ్ చేయడం మరింత హీట్ పెంచింది. భారతీయ జనతా పార్టీ పై మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించారు..

**అసలేం జరిగిందంటే..**

అరవింద్ కేజ్రీవాల్ తోపాటు పలువురు నేతలు.. గురువారం మాట్లాడుతూ.. తమ అభ్యర్థులను బీజేపీ కొనేందుకు యత్నించినట్టు ఆరోపణలు గుప్పించారు. ఆపరేషన్ లోటస్ ప్రారంభించారంటూ విమర్శించారు. ఇప్పటిదాకా 16 మందికిపైగా ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్ కాల్స్ వెళ్లినట్లు లెక్కతో సహా చెబుతున్నారు ఎంపీ సంజయ్ సింగ్. ఒక్కొక్కరికి 15 కోట్లు ఆఫర్ చేస్తున్నట్లు బీజేపీపై మండిపడ్డారు. బీజేపీ ఫిర్యాదుతో ఆప్ బేరసారాల ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించారు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా.. ఆ వెంటనే.. ఏసీబీ అధికారుల బృందం కేజ్రీవాల్ ఇంటికి వెళ్లింది. అంతకు ముందే ఆప్ అభ్యర్థులు అంతా అక్కడకు చేరుకోగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.




దర్యాప్తునకు హాజరుకావాలని ఏసీబీ బృందం నోటీసులు సైతం ఇచ్చింది. ఇక.. కేజ్రీవాల్ ఇంట్లో ఏసీబీ దర్యాప్తుపై ఆప్ న్యాయవాదులు ఆందోళనకు దిగారు. ఏసీబీ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది రిషికేష్‌కుమార్. ఏ రూల్ ప్రకారం కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ అధికారులు వచ్చారని ప్రశ్నించారు. కేజ్రీవాల్ ఇంట్లోకి ఏసీబీ రావడం చట్టవిరుద్ధం అన్నారు. దర్యాప్తు సంస్థలను కొందరు కామెడీగా మార్చేస్తున్నారని ఆరోపించారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది రిషికేష్‌కుమార్. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ డ్రామా చేస్తున్నారని ఆరోపించారు ఆమ్‌ఆద్మీ ఎంపీ సంజయ్‌సింగ్. ఇప్పటివరకు 16 మందికి పైగా ఆప్ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్లు వచ్చాయన్నారు. బీజేపీ కొనుగోలు వ్యవహారంపై ఏసీబీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సంజయ్‌సింగ్.కాగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి.. ఫలితాలకు కొన్ని గంటల ముందు.. రాజకీయం మరింత హీటెక్కింది..

## ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్



**న్యూఢిల్లీ:** ప్రధాన నరేంద్ర మోదీ అమెరికా పర్యటన తేదీలు ఖరారు అయ్యారు. ఫిబ్రవరి 12-13 తేదీల్లో మోదీ అమెరికాలో పర్యటిస్తారని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారంనాడు తెలిపారు. తన పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మోదీ కలుసుకుంటారు. ''ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో అధికారిక పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకరాం చేపట్టిన తర్వాత మోదీ జరుపుతున్న తొలి పర్యటన ఇది. ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు" అని మిడియా సమావేశంలో మిస్రీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడిని వచ్చేవారంలో కలుసుకునేందుకు మోదీని ఆహ్వానించినట్టు వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ఇటీవల ప్రకటించిన క్రమంలో మోదీ పర్యటన తేదీలు ఖరారయ్యారు. భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటించారు. ''చాలాకాలం తర్వాత ఈరోజు ఉదయం ఫోనులో మాట్లాడాను. బహుశా ఫిబ్రవరిలో ఆయనకు శ్వేతసౌధానికి వచ్చే అవకాశం ఉంది" అని ట్రంప్ తెలిపారు. గత జనవరి 27న ట్రంప్‌తో మోదీ ఫోనులో సంభాషించారు. అంతర్జాతీయ శాంతి, భద్రత, టెక్నాలజీ-ట్రేడ్-డిఫెన్స్ రంగాల్లో అడ్వాన్స్‌డ్ కోఆపరేషన్‌కు తీసుకోవాల్సిన చర్యలపై ఉభయులూ చర్చించారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడంతో పాటు దేశంలోని స్కిల్డ్ వర్కర్లకు వీసాల మంజూరును సులభతరం చేయాలని ప్రధానంగా ఈ పర్యటనలో ట్రంప్ దృష్టికి మోదీ తీసుకువచ్చే అవకాశాలున్నాయి.

## పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఇండియన్ ఆర్మీ



**ఢిల్లీ:** జమ్మూకాశ్మీర్‌లో శుక్రవారం సుమారు 12 మంది పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు. కృష్ణా ఘాటీ సెక్టార్ వద్ద ఏడుగురు పాక్ ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. భారత సైనిక శిబిరంపై ఉగ్రవాదులు ఆకస్మిక దాడికి పాల్పడ్డారు. దాడి చేసి కృష్ణా ఘాటీ సెక్టార్‌లోకి ప్రవేశించేందుకు యత్నించారు. అయితే వారి చొరబాటు ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఆకస్మిక దాడి చేసిన పాక్ ఉగ్రవాదులపైకి ఎదురుకాల్పులు జరిపారు. ఈ దాడుల్లో ఏడుగురు ఉగ్రవాదులు మృతిచెందారు. మరోవైపు జమ్మూకాశ్మీర్ పూంచ్ జిల్లాలోని బత్తల్ సెక్టార్‌లో ల్యాండ్‌మైన్ పేలి ఐదుగురు పాక్ ఉగ్రవాదులు మరణించారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి భారత వైపునకు ఉగ్రవాదులు కంచె దాడుతున్న సమయంలో మందుపాతర పేలింది. ఓ ఉగ్రవాది ల్యాండ్‌మైన్ మీద కాలివేయడంతో ఈ సంఘటన జరిగిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదుల వద్ద ఐఈడీ కూడా ఉందని ల్యాండ్‌మైన్‌తోపాటు ఐఈడీ కూడా పేలిపోయినట్లు వెల్లడించారు. భారత్?లోకి ఉగ్రవాదులు ప్రవేశించకుండా ఇండియన్ ఆర్మీ.. లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద వివిధ ప్రాంతాల్లో ల్యాండ్ మైన్లు ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే అక్రమంగా ప్రవేశిస్తున్న ఉగ్రవాదులు మృతిచెందినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీని పాక్ కశ్మీర్ సంఘీభావ దినంగా పాటిస్తోంది. ఈ సందర్భంగా భారత్ లో చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు ప్రయత్నించారు. జమ్మూకశ్మీర్ లోని పూంచ్ సెక్టార్ లో కృష్ణా ఘాటి వద్ద టెర్రరిస్టుల చొరబాటు యత్నాన్ని భారత జవాన్లు భగ్నం చేశారు. ఉగ్రవాదులు చొరబడేందుకు వీలుగా భారత సైన్యం దృష్టి మరల్చేందుకు పాక్ బోర్డర్ యాక్షన్ టీమ్ (బీఏటీ) కాల్పులకు తెగబడింది. ఓ భారత సైనిక పోస్టుపై కాల్పులు జరిపింది. ఈ కాల్పులను భారత సైన్యం దీటుగా తిప్పికొట్టింది. ఈ ఘటనలోనే ఏడుగురు పాకిస్థానీలు హతమయ్యారు. మృతుల్లో పలువురు అల్ బదర్ ఉగ్రవాద గ్రూపుకు చెందిన వారు ఉన్నట్టు భావిస్తున్నారు.

## అమెరికా బహిష్కరణ జాబితాలో 487 మంది భారతీయులు: విదేశాంగ శాఖ

అక్రమ వలసదారులపై అమెరికా కఠిన వైఖరి

104 మంది భారతీయులను వెనక్కి పంపిన అగ్రరాజ్యం

సంకెళ్లతో వెనక్కి పంపించడంపై భారత్ ఆందోళన తెలియజేశామన్న విదేశాంగ శాఖ

అమెరికా బహిష్కరణకు గురైన వారి తుది జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అక్రమ వలసదారుల తరలింపులో భాగంగా ఇదివరకే 104 మంది భారతీయులను అమెరికా వెనక్కి పంపింది. ఈ నేపథ్యంలో అమెరికా బహిష్కరణ తుది జాబితాలో ఎంతమంది ఉన్నారనే విషయాన్ని విదేశాంగ శాఖ వెల్లడించింది. అదే సమయంలో, భారతీయులను సంకెళ్లతో తరలించిన అంశంపై కూడా విదేశాంగ శాఖ స్పందించింది. ఈ విషయమై అమెరికా వద్ద తమ ఆందోళనను తెలియజేశామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు.

## ఎంసీసీ ఉల్లంఘనపై 1,100 కేసులు, 35,000 మంది అరెస్టు

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై భారీగా కేసులు నమోదయ్యాయి. పెద్ద సంఖ్యలో అరెస్టులు చోటుచేసుకున్నాయి. ఎంసీసీ ఉల్లంఘనల కింద 1,100 కేసులు నమోదు కాగా, 35,000 మందిని అరెస్టు చేసినట్టు శుక్రవారంనాడు ఒక అధికార ప్రకటన వెల్లడించింది. జనవరి 7వ తేదీన ఎంసీసీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకూ ఈ కేసుల నమోదు, అరెస్టుల పర్వం చోటుచేసుకుంది. ఢిల్లీ పోలీసులు విడుదల చేసిన సమాచారం ప్రకారం, వివిధ నిబంధనల కింద ముందస్తు చర్యలు, ఇతర కార్యకలాపాల్లో భాగంగా 35,516 మందిని అదుపులోకి తీసుకున్నారు. అక్రమ ఆయుధాల నిరోధక చట్టం కింద 499 మందిని అరెస్టు చేసి, 477 అక్రమ మారణాయుధాలు, 538 కార్ట్రిడ్జిలు స్వాధీనం చేసుకున్నారు. 1,15,103 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 1,426 మందిని అరెస్టు చేశారు. రూ.77.9 కోట్లు విలువచేసే 206.712 కిలోల మాదక ద్రవ్యాలు, 1.200 నిషేధిత ఇంజక్షన్లు స్వాధీనం చేసుకుని 179 మందిని అరెస్టు చేశారు. రూ.11.70 కోట్ల నగదు, 37.39 కిలోల వెండిని ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి.

# ఆ అడవికి ఆయనే రాజు.. ఆయనే మంత్రి..?



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 07:
మహానంది మండలంలోని చలమ రేంజ్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతానికి ఆయనే రాజు... ఆయనే మంత్రి అనే విధంగా అటవీ శాఖకు చెందిన ఒక ఉద్యోగి వ్యవహరిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఆయన చేసేది చిరు ఉద్యోగం అయినా చిరుతల అటవీ ప్రాంతంలోకి వెళ్లే వారిని వేధిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అడవి ప్రాంతంలోనికి ప్రవేశించి వెదురు, పట్టుడు కర్రలు, ఏదైనా అటవీ సంపద దొంగలించుకుని తీసుకురావాలన్న తన వాటా చెల్లించనిదే అటవీ ప్రాంతంలోనికి ప్రవేశింపనియ్యరని కాదు కూడదంటే కేసులు నమోదు చేయిస్తానని వేధిస్తున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి. చివరకు వన్య మృగాల వేటాడే వారికి, గ్రావెల్ మరియు ఎర్ర మట్టి తరలించే వారి కి కూడా అండదండలు అందిస్తూ భాగస్వామ్యం అయినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఎవరైనా అటవీశాఖ అధికారులు దాడులు చేయాలంటే తమను కాదని రారని భరోసా ఇస్తున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి. ఏది ఏమైనా ఆ ఉద్యోగి మాట చెల్లుబాటు అవడంతో పాటు అక్కడ పనిచేసే సిబ్బంది ఉన్నత అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇంతకు ఆ చిరు ఉద్యోగికి ఉన్న పవర్ ఏమిటి, ఎవరి అండ దండలతో అలా వ్యవహరిస్తున్నారు, అధికారులను బుట్టలో పడవేసుకున్నారా అనేది చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. చలమ రేంజి పై అధికారులు దృష్టి సారిస్తే పలు రకాల ఆసక్తికర విషయాలు వెలుగులోనికి వచ్చే అవకాశం ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. గత కొంతకాలం నుంచి ఆ ఉద్యోగి తమకు అనుకూలమైన వారిని మాత్రమే అటవీ ప్రాంతంలోనికి పంపించి అటవీ సంపద అక్రమ రవాణాకు దోహదం చేస్తున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## 10వ తరగతి విద్యార్థులకు "ప్రజ్ఞా వికాసం" మోడల్ పరీక్ష విజయవంతం.

**-ప్రశ్న పత్రాలు విడుదల చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 07 పదవ తరగతి విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ పరీక్ష విజయవంతం అయిందని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ఆర్ నాయక్ తెలిపారు. నిర్వహిస్తున్నా మోడల్ పరీక్షల ప్రశ్న పత్రాలు జిల్లా విద్యా శాఖ అధికారి జనర్దన్ రెడ్డి విడుదల పెడ్తున్నా ఈ పరీక్షలు విద్యార్థుల కు మేలు కలుగుతుందిని ఎస్ఎఫ్ఐ నాయుకులు మరింత ఇలాంటి కార్యక్రమలు చేసి విద్యార్థులకు ప్రోత్సహం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. ఆర్. నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఇప్పటి నుండే మార్కులు, ర్యాంకులు, గ్రేడులు సంపాదించి, తమ భవిష్యత్తుకు బాటలు వేసుకునే అన్వేషణలో నిమగ్నమై, పరీక్షల్లో పేపరు ఎలా వస్తుందో అనే ఆలోచనలలో ఉన్నారు. విద్యార్థులలో ఈ భయాన్ని పోగొట్టి మనోధైర్యాన్ని నిలిపేందుకు ప్రముఖ విద్యావేత్త, కృష్ణా, గుంటూరు గ్యాడ్యుయేట్ ఎం.ఎల్.సి. శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు పర్యవేక్షణలో భారత విద్యార్థి ఫెడరేషన్, యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ పరీక్ష "ప్రజ్ఞా వికాసం" 10వ తరగతి విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూర్, నందికొట్కూరు, పాణ్యం నియోజకవర్గంలలో దాదాపు 5వేల మంది విద్యార్థులు పాల్గొన్ని జయప్రదం చేశారని వారు అన్నారు. జిల్లా అధ్యక్షులు రాజా, నాయుకులు సందీప్,మధు,హర్ష,సాయి,ప్రవీణ్,రామ్,రూపేష్,యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలి

**-టిడిపి నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 07:
నంద్యాల నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించాలానే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల బొమ్మల సత్రం ఆర్ట్స్ కాలేజ్ నందు ఫిబ్రవరి 14 వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించబోయే జాబ్ మేళా గోడపత్రికను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నిరుద్యోగ యువతి యువకులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం పొంది తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్కిల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతీ ప్రసాద్ , స్కిన్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కరి ఆసుపత్రి లో లాప్రోస్కోపిక్ సర్జికల్ విభాగం ప్రారంభం.!

**-ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ.**

**-లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సల నూతన విభాగం.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 07:
నంద్యాల శ్రీనివాస్ నగర్ మెయిన్ రోడ్డు లో డాక్టర్ విజయబాబు నిర్వహిస్తున్న శ్రీకరి ఆసుపత్రిలో లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నరేష్ కుమార్,అనస్థీషియా నిపుణురాలు డాక్టర్ శ్రీ నిజ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం నూతన లాప్రోస్కోపిక్ మరియు ఎండోస్కోపిక్ శస్త్ర చికిత్సల విభాగం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ప్రారంభించారు.
ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, నంద్యాల శాంతిరాం ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల డి సి హెచ్ ఎస్ డాక్టర్ జఫరుల్లా, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి, నంద్యాల ఐఎంఎ మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నర్మద కన్సల్టేషన్ రూమ్, ఓ పి డి, ఆపరేషన్ థియేటర్ తదితర విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు, మాట్లాడుతూ నంద్యాలలో డాక్టర్ విజయబాబు గత దశాబ్ద కాలంగా శ్రీకరి ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారని, ఈ ఆసుపత్రిలో నూతనంగా డాక్టర్ నరేష్ కుమార్ ,డాక్టర్ శ్రీనిజల ఆధ్వర్యంలో లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సల విభాగం ప్రారంభించడం అభినందనీయమన్నారు. డాక్టర్ నరేష్ లాప్రోస్కోపీ సర్జరీలో మంచి నైపుణ్యం గల వైద్యులని, ఉత్తమ వైద్య సేవలు అందిస్తారని అన్నారు. ఆధునిక వసతులతో ఏర్పాటు చేసిన ఈ విభాగంలో నంద్యాల ప్రాంత ప్రజలకు ఉన్నత స్థాయి వైద్య సేవలు పొందే అవకాశం ఉందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నంద్యాలలో పలువురు స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు ఈరోజు వివిధ ఆసుపత్రులలో అందుబాటులోకి వచ్చాయని, గతంలో లాగా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నంద్యాల లోనే చికిత్సలు పొందవచ్చని అన్నారు.
డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉన్నత ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి,డాక్టర్ విజయబాబు, డాక్టర్ వసుధ రాణి, డాక్టర్ నర్మద,డాక్టర్ జహంగీర్ అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.

# జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచండి.

**-అన్ని ప్రభుత్వ సెక్టార్ల లబ్ధిదారులకు విరివిగా రుణాలు అందించండి. -జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వాములు కావాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 07:
జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో బ్యాంకు మేనేజర్ల జిల్లా ఓరియంటేషన్ వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ డీజీఎం సురేంద్ర గౌడ్, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటరమణ, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డీజీఎం ఉమామహేశ్వర రెడ్డి, సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ కిరణ్ ప్రభు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ అన్ని బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలు, పర్యాటక రంగం, బలహీన వర్గాల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర ప్రాథమిక రంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి రుణాలు విరివిగా మంజూరు చేయడంలో బ్యాంకర్లు ముఖ్య భూమిక పోషించి జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. కోస్టల్ తరహాలో మూడు పంటలు పండించే భూములు నంద్యాల జిల్లాలో ఉన్నాయన్నారు. స్వార్ధాన్ని విడనాడి సహాయం చేయాలన్న సత్సంకల్పంతో నిర్దేశిత లక్ష్యం మేరకు అన్ని ప్రభుత్వ రంగాల యూనిట్లకు రుణాలు అందజేసి పేదరిక నిర్మూలనకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. సప్త నదుల సంగమం సంగమేశ్వరం కృష్ణానది పరివాహక ప్రాంతంలో సాగునీటి కాలువల కింద 5.97 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకుంటారని రైతులకు అవసరమైన సమయంలో జాప్యం చేయకుండా పంట రుణాల మంజూరుకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. గోదావరి జలాలను కూడా కృష్ణా నదికి అనుసంధానం చేసి రాయలసీమ ప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకర్లు సహకారం అందించడంతోపాటు వ్యాల్యూ ఎడిషన్, బ్రాండ్, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో కూడా బ్యాంకర్లు భాగస్వాములు కావాలన్నారు. ఎల్లో ఖర్జూర, ఆవకాడో, ఆయిల్ ఫామ్, సుగంధ అరటి, డ్రాగన్ ఫ్రూట్ తదితర వాణిజ్య పంటలకు జిల్లాలోని భూములు అనుకూలంగా ఉన్నాయని అలాంటి రైతులని ప్రోత్సహించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఇచ్చే పంటలకు, స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులకు బ్యాంకర్లు చేయూతనందించాలన్నారు. 70 వేల హెక్టార్లలో రైతులు ఒక పంట మాత్రమే వేసుకొని ఖాళీగా ఉంచుతున్నారని సంబంధిత భూములలో సాగు చేసేందుకు రుణాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న 129 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో కోటి చేప పిల్లలు పెంచుకునే స్థాయికి జిల్లా రావాలని ఇందుకు బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. అధిక పాలను ఇచ్చే గేదె కొనుగోలు చేసే పాడి రైతులకు రుణాలు ఇచ్చి సహకరించాలన్నారు. జిల్లాలో 48 చెంచుగూడాలలో పదివేల మంది గిరిజనులు నివాసం ఉంటున్నారని పీఎం జన్మన్ కింద 527 గృహాలు నిర్మాణం చేసి ఇచ్చేందుకు ఏజెన్సీలు ముందుకు రావాలని ఇందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. పీఎం సూర్య గారు పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 21 పుణ్యక్షేత్రాలను అనుసంధానం చేస్తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలన్నారు.
జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ బ్యాంకర్లు, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. సమన్వయ లోపం ఏర్పడితే లబ్ధిదారులకు నష్టం జరగడంతో పాటు దేశవృద్ధి రేటు కూడా కుంటు పడే అవకాశం ఉందన్నారు. అనంతరం వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు సంక్షేమ శాఖల అధికారులు ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాలు, మార్గదర్శక సూత్రాలను బ్యాంకర్లకు వివరించారు.

# కోట్లు విలువ చేసే మా స్థలాన్ని ఆ డాక్టర్ కబ్జా చేశారు

## -డాక్టర్ మధుసూదన్ రావు పై కత్తి శ్రావణి సంచలన ఆరోపణలు..?

-సవరణ డాక్యుమెంట్స్ సృష్టించి కబ్జా చేశారు.

-అప్పటి డిటి రమాదేవి,సబ్ రిజిస్ట్రార్ సునంద ప్రధాన పాత్ర పోషించారు.?

-110/55 సర్వే నంబర్ లో 5.60 సెంట్లు కబ్జాకు గురైంది.

-సర్వే కొలతలు చేయకుండా అప్పటి ఎమ్మెల్యేశిల్పా రవిఅడ్డుకున్నారు.?

-మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్న కత్తి శ్రావణి రెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 07:
నంద్యాల మండలం రైతు నగర్లో 30 కోట్లు విలువ చేసే నా స్థలాన్ని డాక్టర్ మధుసూదన్ రావు కబ్జా చేశారని కత్తి శ్రావణి రెడ్డి ఆరోపించారు.డాక్టర్ కు అప్పటి ఎమ్మెల్యే శిల్పా రవి, డిటీ రమాదేవి,సబ్ రిజిస్ట్రార్ సునందా,అప్పటి సి ఐ ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలు అందించారని మీడియా ముందు పేర్కొన్నారు.స్థానిక ఒక లాడ్జి లో కత్తి శ్రావణి పాత్రికేయుల సమావేశంలో ఆరోపించింది.ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ రైతు నగర్ లో మా పూర్వీకులకు చెందిన 110/55 లో డాక్యుమెంట్ నంబర్ 75/1990.56 పేరుతో డాక్యుమెంట్స్ ఉన్నాయని అన్నారు.మా స్థలాన్ని డాక్టర్ మధుసూదన్ రావు కబ్జా చేశారని ఆరోపించారు.ప్రస్తుతం నేను ఆళ్లగడ్డలో ఉండడం వల్ల మా స్థలం కబ్జాకు గురైందని 2019 లో తెలిసిందని అన్నారు.న్యాయం కోసం తహశీల్దార్ కార్యాలయానికి వెళితే అప్పటి తహశీల్దార్ శ్రీనివాసులు మీరు వైసిపి కార్యకర్తనా,టిడిపి కార్య కర్త నా అని అడిగారని అన్నారు.వైసిపి కార్యకర్త అయితే ఎమ్మెల్యే నుంచి లెటర్ తీసుకొస్తే న్యాయం చేస్తామని,టిడిపి కార్య కర్త అయితే న్యాయం జరగదని చెప్పారని అన్నారు.50 లక్షలు లంచం తీసుకొని అప్పటి డీటి రమాదేవి ఆన్లైన్ చేశారని ఆరోపించారు.అప్పట్లో అర్.ఓ.అర్ కేసు నడుస్తుండగా పొజిషన్లో ఉన్నట్టు డాక్యుమెంట్ సృష్టించారని ఆరోపించారు.అప్పటి సబ్ రిజిస్ట్రార్ సునంద బలవంతంతో డాక్యుమెంట్ రైటర్ సుమన్ తో డాక్యుమెంట్ రాయించి రిజిస్టర్ చేశారని ఇది తప్పు మేడం అని సుమన్ చెప్పినా ఏమి కాదని రిజిస్టర్ చేశారని అన్నారు.సుమన్ చెప్పిన విషయాలు ఆధారాలతో సహా ఉన్నాయని మీడియా కు చూపించారు.సవరణ డాక్యుమెంట్ సృష్టించి కబ్జా కు పాల్పడ్డారని ఆరోపించారు.అర్.ఓ.అర్ కేసు విచారణ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసి డొర్లు మూసి అప్పటి సి ఐ ప్రభాకర్ రెడ్డి ఎలా వస్తారని ప్రశ్నించారు.మా పూర్వీకులు కత్తి పెద్ద వీరారెడ్డి,చిన్న వీరా రెడ్డి ఈసి లో అమ్మినట్లు ఉందా,వీరికి ఎలా వచ్చింది,లింకులు కూడా లేవన్నారు.1956 లో మా పూర్వీకులు కత్తి శ రబారెడ్డి పేరు న డాక్యుమెంట్స్ ఉన్నాయని చూపించారు.డాక్టర్ మాత్రం వెంకటేశ్వర్లు నుంచి సుబ్బారావు కొన్నారని ఆయన నుంచి మేము కొన్నమని చెపుతున్నారని అన్నారు.గతంలో పని చేసిన ఎమ్మార్వో రవి కుమార్ అర్.ఓ.అర్ లో గతంలో ఎవరికి అన్నలేదని చెపుతూ సర్వే చేస్తే 1.50 సెంట్లు ఎక్కువగా ఉందని చెప్పారన్నారు.అప్పట్లో సర్వే చేయకుండా శిల్పా రవి అడ్డుకున్నారని,నేను చెప్పినా సర్వే చేయిస్తావా అని అప్పటికి, అప్పుడు రవి కుమార్ ను ట్రాన్స్ఫర్ చేయించారని ఆరోపించారు.సేవా ముసుగులో డాక్టర్ మధుసూదన రావు,ఆయన బావమరిది బొగ్గరపు నాగరాజు చేస్తున్న కబ్జాలు అన్ని ఇన్ని కాదన్నారు.నా పై కేసులు పెట్టారు.రౌడి షీట్ ఓపెన్ చేయించి స్మశానంలో చంపి పడేసిన దిక్కెవరు అని ఒక ఆడపిల్లను అని చూడకుండా బెదిరించారని వాపోయారు.పాత అడం గల్ లో మా పేర్లే ఉన్నాయని అన్నారు.మా స్థలం ఎక్కడికి పొడు అనే ధీమాలో ఉంటే పాస్ పుస్తకాలు పుట్టించారని అన్నారు.మా పూర్వీకులు అప్పట్లో మసీదు పురంలో ఉండడం వల్ల చాబోలు,సిరువెళ్ళ,సాంబవరం గ్రామాల్లో పొలాలు ఉన్నాయని అన్నారు.మా పూర్వీకులకు చబోలు గ్రామానికి చెందిన చిట్టేపు అంకమ్మ, చిట్టేపు వెంకటరెడ్డి మా పూర్వీకులకు దాన విక్రయం చేశారని అన్నారు. డిటి రమాదేవి కి నంది ప్యారడైజ్ లో 1.50 లక్షలు పెట్టీ ఇల్లు కొనుగోలుచేసిందని ఆరోపించారు.గతంలో న్యాయం కోసం కలెక్టర్,ఎస్పీ,జేసీ దృష్టికి తీసుకొని వెళ్ళినా న్యాయం జరగలేదని వాపోయింది.అప్పటి ఎస్పీ రఘు వీరారెడ్డి కి పిర్యాదు చేయడానికి వెళితే పిర్యాదు తీసుకోకుండా శిల్పా రవి అడ్డు పడ్డారని అన్నారు.ఇదే కాకుండా తోట దామోదర్,పార్థసారథి లకు 55 సర్వే నంబర్ లో ఇక్కడినుంచి వచ్చింది అధికారులు తెలుసుకోవాలని అన్నారు.సేవా ముసుగులో డాక్టర్ మధుసూదన రావు, ఆయన బావ మరిది బోగ్గరపు నాగరాజు చేస్తున్న కబ్జాలు అన్నీ ఇన్ని కవని అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టు బాధితులకు న్యాయం చేయాలని కోరారు.డాక్టర్ కు సహకరించిన అందరి గురించి విచారించాలని కోరారు.ఒక మహిళకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్,ఎన్.ఎం.డి.ఫరూఖ్,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ న్యాయం చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు.నేను చెప్పిన విషయాలు అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

# శ్రీమతి రమాబాయి భీమ్‌రావ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం.

-సామాజిక కార్యకర్త
డోన్ పి.మహమ్మద్ రఫి.





ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 07:
ఫిబ్రవరి 07 న శ్రీమతి రమాబాయి భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డోన్ పట్టణంలో శ్రీనివాస్ నగర్ లోని ఎంపీపి స్కూల్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో స్కూల్ హెచ్ ఎం ఆర్. రామునాయక్ అధ్యక్షతన శ్రీమతి రమాబాయి భీమ్‌రావ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బి. పద్మ విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ శ్రీనివాస్ నగర్ ఎంపీపి స్కూల్ హెచ్ ఎం ఆర్. రామునాయక్ ,సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి,డోన్ శ్రీనివాస్ నగర్ ఎంపీపి స్కూల్ హెచ్ ఎం ఆర్.రాము నాయక్ తెలిపారు.అలాగే సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి విద్యార్థులకు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు.నీటిని వృధా చేయకుండ జల సంక్షోభాన్ని అరికట్టాలని,విద్యార్థులు అనవసరంగా స్మార్ట్ ఫోన్ ఎక్కువ వాడకుడదని తెలియజేశారు.ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులను సంప్రదించకుండా నొప్పులు మాత్రలు వాడరాదు.చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని,నీళ్ళు శరీరానికి తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

# రమాబాయ్ అంబెడ్కర్ 127వ జయంతి.



ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 07: కర్నూలు పట్టణంలోని బీ క్యాంపు నందు గల యస్సి,యస్టీ,బీసీ,మైనారిటీ, మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ ఆధ్వర్యంలో రమాబాయి అంబెడ్కర్ 127వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది.విజయ లక్ష్మి ,రాయలసీమ అధ్యక్షురాలు భారతమ్మ లు రమబాయి అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంది విజయ లక్ష్మీ గారు మాట్లాడుతూ 7 - 2 -1898 న జన్మించిన రమాబాయి 9 సంవత్సరంల వయసులోనే అంబెడ్కర్ తో వివాహం జరిగింది. అప్పటి నుండి అంబెడ్కర్ కు అన్ని విషయాల్లో తోడుగా ఉంటు బాబా సాహెబ్ అంబెడ్కర్ విజయాలకు రమాబాయి కారణమని ఆమె అన్నారు.రమాబాయి తన త్యాగాల పునాదుల మీద బాబాసాహెబ్ ని ఒక మేను పర్వతంగా నిలబెట్టిందని, అంతేకాకుండా అంబెడ్కర్ ఒక్కో విజయం వెనుక రమాబాయి త్యాగాల తాలూకు ఎన్నో గాయాలు ఆమెలో ఉన్నాయని అన్నారు. అంబెడ్కర్ కు ఎల్లవేళలా తోడుంటూ, ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ, ఆయన ఉన్నత చదువుల కోసం తాను ఎన్నో బాధలు అనుభవించిందని, ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడలకలు అమ్మి కుటుంబాన్ని పోషించడమే కాక అందులో కొంత డబ్బును అంబెడ్కర్ కి పంపించేదని ఆమె అన్నారు. రమాబాయి పేదరికంతో పోరాటం చేస్తూ , ఆ పేదరికం కారణంగా తన సంతానంలో ఒక్కొక్కరుగా చనిపోతున్నా , మొక్కవోని ధైర్యంతో రమాబాయి అంతటి బాధను గుండెల్లోనే దాచుకొని బాబాసాహెబ్ కి ధైర్యాన్ని నూరిపోసేవారని ఆమె అన్నారు. రమాబాయి తన కొడుకు చనిపోయినప్పుడు బాబాసాహెబ్ చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి చూసి తన కొంగును చింపి కొడుకు శవం మీద కప్పి ,తమ పరిస్థితిని ఎదుటివారికి చూపించకుండా జాగ్రత్త పడిన విషయం తేలిస్తే బాబాసాహెబ్ కోసం ఆమె పడిన ఆవేదన ఇట్టే అర్థం అవుతుందని ఆమె తెలిపారు. 9 సంవత్సరాల అతి చిన్న వయసులోనే అంబెడ్కర్ జీవితంలోకి వచ్చిన రమాబాయి 30 సంవత్సరాలు ఆయనతో ఉండి, అంబెడ్కర్ అత్యున్నత స్థాయికి ఎదగడంలో రమాబాయిది ఒక ప్రత్యేకమైన స్థానం అని ఆమె అన్నారు. నేటి తరం మహిళలకు రమాబాయి ఆదర్శం అని,రమాబాయి అంబెడ్కర్ అంటేనే పోరాటం, రమాబాయి అంబెడ్కర్ అంటేనే త్యాగం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈరమ్మ,ఎలిశమ్మ, కటికె భానుపద్మావతి, హుసేన్ బీ,దస్తగిరమ్మ,కొమ్ము పెద్దక్క, షేకున్ బి, లక్మేశ్వరి,రంగమ్మ,కన్యాకుమారి లు పాల్గొన్నారు.

# ఏపీలో జిల్లాల పునర్విభజనకు రంగం సిద్ధం..?




ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 07:
మొదటి ఐదేళ్లు టీడీపీఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత 13 జిల్లాలతో విభజిత ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. మొదటి ఐదేళ్లు టీడీపీ అధికారంలోకి రావడంతో జిల్లాల జోలికి పోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జిల్లాలను అలాగే ఉంచి పరిపాలన సాగించారు. అయితే పరిపాలనా సౌలభ్యం కోసం పార్లమెంటు నియోజకవర్గాలను జిల్లాలుగా ఏర్పాటు చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అందుకు అనుగుణంగా ఆ పార్టీ అధికారంలోకి రాగానే పార్లమెంటు నియోజకవర్గాలకు అనుగుణంగా జిల్లాలను ఏర్పాటు చేసింది. మన్యం జిల్లాను మాత్రం కొత్తగా ఏర్పాటు చేసింది. దీంతో మొత్తం 26 జిల్లాలు ఏర్పాటయ్యాయి. అయితే ఇలా జిల్లాలను పునర్విభజించడపై కొన్ని చోట్ల అభ్యంతరాలు తలెత్తాయి.జిల్లాల పునర్విభజన సక్రమంగా సాగలేదని కొన్నిచోట్ల జిల్లా కేంద్రాలు రాజదాని అమరావతి కంటే దూరంగా ఉన్నాయనే విమర్శలు వచ్చాయి. దీంతో తాము అధికారంలోకి వస్తే జిల్లాలను పునర్విభజిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి రావడంతో జిల్లాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అందులో భాగంగానే ఇటీవల జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో జిల్లాలను పునర్విభజించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో జిల్లాల పునర్విభజన ఎలా ఉంటుంది.. ఏ నియోజకవర్గాలు ఏ జిల్లాలోకి వెళ్తాయి.మొత్తం ఎన్ని జిల్లాలు ఏర్పాటవుతాయి.అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
ప్రస్తుతం ఉన్న 26 జిల్లాల్లో మెజారిటీ బాగానే ఉన్నాయి. అయితే అక్కడక్కడా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా పోలవరం ముంపు మండలాలను కలిపి ఓ జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. దీనికి చంద్రబాబు కూడా సుముఖంగా ఉన్నారు. అలాగే మార్కాపురం, డోన్, పోలవరం, మదనపల్లె కేంద్రాలుగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. వీటిని పరిగణనలోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అయితే ఇప్పుడున్న జిల్లా కేంద్రాలను మార్చితే ఆయా నియోజకవర్గాల్లో మళ్లీ సమస్యలు తలెత్తే ప్రమాదం కూడా ఉంది. ఉదాహరణకు ప్రస్తుతం రాయచోటి కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఉంది. ఈ జిల్లా కేంద్రాన్ని రాజంపేటకు తరలిస్తారనే ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే రాయచోటి ఎమ్మెల్యే, మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఇబ్బందులు తలెత్తడం ఖాయం.
కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా త్వరలోనే అధికారులకు ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ ఏడాదిలోపే జిల్లాల పునర్విభజనను పూర్తి చేస్తారని తెలుస్తోంది. దాదాపు 32 జిల్లాలు ఏర్పాటయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఏపీ కంటే తక్కువ భూభాగం, జనాభా ఉన్న తెలంగాణలో 31 జిల్లాలున్నాయి. అలాంటిది ఏపీకి 32 జిల్లాలు ఉండడం సబబే అని కొందరు వాదిస్తున్నారు. అయితే ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఏపీకి జిల్లాలు పెరిగితే మరింత భారం తప్పదని, అన్ని జిల్లాలు అవసరం లేదనే వాళ్లూ ఉన్నారు. మరి చంద్రబాబు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.

# మహానందిలో వైభవంగా పల్లకి సేవ.



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 07:మహానంది క్షేత్రంలో శుక్రవారం రాత్రి పల్లకీ సేవను ఆలయ వేదపండితులు, అర్చకులు వైభవంగా నిర్వహించారు. కల్యాణమంటపంలో ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆశీనులు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల శివనామస్మరణ మధ్య పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక







## శ్రీ సంకల్ప్ పాఠశాల లో ఘనంగా జరిగిన

# స్పెక్టాక్యులర్ స్పోర్ట్స్ గాలా 2025




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 07:

నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ పాఠశాల నందు స్పెక్టాక్యులర్ స్పోర్ట్స్ గాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారి ఐశ్వర్యా రెడ్డి శ్రీ సంకల్ప్ విద్యా సంస్థల అధినేత శ్రీ సుధాకర్ వారి సతీమణి ప్రిన్సిపల్ రమ్యా రెడ్డి, పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. చైర్మన్ ఆధ్వర్యంలో ర్యాలీతో స్కేటింగ్,డ్రమ్స్ లతో విద్యార్థులు బాలాజీ కాంప్లెక్స్ నుండి సంకల్ప్ పాఠశాల వరకు ర్యాలీ ని నిర్వహిస్తూ ముఖ్య అతిథి నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి ఐశ్వర్య రెడ్డి ని స్వాగత సత్కారాలతో ఆహ్వానించారు.కార్యక్రమంలో మొదటగా జ్యోతి ప్రజ్వలన గావించి నా అనంతరం, ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ



చేయగా, శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ మరియు వారి సతీమణి ప్రిన్సిపల్ శ్రీమతి రమ్యా రెడ్డి, విద్యార్థుల ప్రత్యేక విభాగల పతాకాలను ఆవిష్కరించారు.

తదనంతరము ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐశ్వర్యా రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల శారీరక మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చే విద్యాలయాలు ఈ మధ్యకాలంలో చాలా అరుదుగా కనిపిస్తున్నాయని, కానీ ఈ పాఠశాలను చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని, క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం,విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించడమే కాక ప్రత్యేక స్పోర్ట్స్ గాలా నిర్వహించడం చూస్తుంటే నాకు చిన్నప్పుడు ఇలాంటి పాఠశాల వాతావరణం ఉండి వుంటే ఎంత బాగుండేదో! అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ..ఆటలంటే ఓటమి గెలుపే కాదు, సహా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి గెలుపుని సహితం తాము ఆనందంగా స్వీకరించాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ..మా పాఠశాలలో అద్భుత క్రీడా ప్రాంగణంతో పాటు అనేక క్రీడా సదుపాయాలు అందించిన చైర్మన్ సుధాకర్ కి ధన్యవాదాలు తెలియజేశారు.తదుపరి కార్యక్రమంలో భాగంగా చిన్నారులకి వారి తల్లిదండ్రులకి వివిధ ఆటలపోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులను బహుకరించారు.క్రీడలకు సంబంధించిన నృత్య ప్రదర్శనలతో చిన్నారులు చూపరులను ఆకట్టుకున్నారు.

పాఠశాల ప్రాంగణమంతా క్రీడా విభాగానికి సంబంధించిన చిత్రాలతో కనువిందు చేసింది.

ఉన్నత తరగతుల విద్యార్థులకు ప్రత్యేక క్రీడా పోటీలను (ఖో ఖో, కబ్బడి , త్రోబాల్, క్రికెట్) నిర్వహించారు.అందులో విజేతలైన విద్యార్థులకు ప్రతి విభాగములోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులను శ్రీ చైర్మన్ సర్ చేతుల మీదుగా ప్రధానం చేసారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మధ్య వినోదాత్మకమైన క్రీడాపోటీలను నిర్వంచి ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా యాజమాన్యం వారు ధన్యవాదములు తెలిపారు.

## శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు- స్పెషల్ బస్సులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఫిబ్రవరి 07:**

మహాశివరాత్రికి శ్రీశైలం సిద్ధం అవుతోంది. ప్రతీ ఏటా శివరాత్రి వేళ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తారనే అంచనాలతో ఏర్పాట్ల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, తెలంగాణ టూరిజం శ్రీశైలం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేస్తోంది. ఈ నెల 26న మహా శివరాత్రి. ప్రముఖ క్షేత్ర శ్రీశైలంలో ఈ నెల 19 నుంచి మహా శివరాత్రి బ్రహ్మో త్సవాలు ప్రారంభం కానున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైలానికి తరలి రానున్నారు. దీంతో, భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. తెలంగాణ టూరిజం శాఖ తాజాగా శ్రీశైలం వంటి ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. రెండు రోజుల పాటు సాగే యాత్ర కోసం పెద్దలకు రూ 2,392 విలువ చేసే ప్యాకేజీలను వెల్లడించింది. శ్రీశైలం యాత్ర ప్రత్యేకంగా రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు.నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు, పిల్లలకు రూ 1,600 గా ఖరారు చేసారు. రెండు రోజులు వసతి సౌకర్యం కల్పించారు. ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. టూర్ లో భాగంగా మధ్యలో సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హొటల్‌కు తీసుకెళ్తారు. శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారుజామున చేసుకునే విధంగా ప్లాన్ చేసారు. రోప్‌వే (పాతాళ-గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శనకు అవకాశం కల్పించనున్నారు.

## రాబోయే రోజుల్లో ఏపీలో ప్రతి పౌరుడికీ డిజి లాకర్

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 07:




రాబోయే రోజుల్లో ఏపీలో ప్రతి పౌరుడికీ డిజి లాకర్ సదుపాయాన్ని కల్పిస్తామని ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్?వెల్లడించారు.పౌరులు తమకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలేవీ భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని, తమ మొబైల్ ఫోన్లోనే అన్ని పత్రాలు డిజిటల్ రూపేణా పొందవచ్చన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు, విభాగాధిపతులతో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) శుక్రవారం సచివాలయంలో ఒక సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో భాస్కర్? మాట్లాడుతూ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఒక సింగిల్ సోర్స్ ఆఫ్ డేటా అనేది లేదన్నారు. ఆయా శాఖల్లో చాలా డేటా ఉన్నప్పటికీ అది అనుసంధానం కాలేదన్నారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగేపని లేకుండా పౌరులకు వారికి కావాల్సిన అన్ని సేవలు వారి చేతిలోని మొబైల్ ఫోన్ ద్వారానే అందించాలనేది సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇటీవలే వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని సేవలు, అన్ని రకాల ధృవీకరణ పత్రాలు ఇందులో పొందే సదుపాయం కల్పిస్తుందన్నారు. ప్రతి శాఖలోనూ ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీఓ)ను నియమించుకోవాలని భాస్కర్? అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి కె. దినేష్ కుమార్, డిప్యూటీ సీఈఓ మాధురి, పౌరసరఫరాల శాఖ ప్రత్యేక అధికారి సౌరవ్ గౌర్, ఐజీ టెక్నికల్ సర్వీస్ శ్రీకాంత్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ వీరపాండ్యన్, జీఎస్‌డబ్ల్యూ డైరెక్టర్? శివ ప్రసాద్? తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లాలో విజిబుల్ పోలిసింగ్.

**-రోడ్డు భద్రత నిభందనలపై అవగాహన...నిభందనలు ఉల్లంఘనలపై చర్యలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఫిబ్రవరి 07:

నంద్యాల జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు మరియు శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ లక్ష్యంగా పోలీస్ అధికారులు సిబ్బంది విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా రహదారులలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. అక్రమ మద్యం,గంజాయి,మరి ఇతర నిషేదితమైనవి అక్రమ రవాణా జరుగకుండా పూర్తిగా అడ్డుకట్ట వేసే విధంగా వాహనాలను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారులపై,ముఖ్యమైన కుడళ్ళలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. పట్టణ శివారు ప్రాంతాలలో మరియు నేరాలు జరిగే అవకాశం ఉన్న



ప్రాంతాలలో డ్రోన్ ల ద్వారా నిఘా ఉంచి పరిశీలించడం జరిగింది.అనంతరం హెల్మెట్ ధారణ ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు ఓవర్ లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్,సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని




రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

## నంద్యాలలో ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేకపోవడం దారుణం.

**-మాజీ ఇక్రా పాఠశాలలో ఉర్దూ జూనియర్ కళాశాలను కొనసాగించాలి.**

**-ఉర్దూ జూనియర్ కళాశాల సొంత భవనం నిర్మించేంతవరకు పోరాటం కొనసాగిస్తాం.**

**-పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి. రఫీ**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 97:

నంద్యాల పట్టణంలో గత ఏడు సంవత్సరాలుగా మైనార్టీ ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనాలు లేకపోవడం దారుణమని పిడిఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి. రఫీ విమర్శించారు. శుక్రవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ సి ఎండి.రఫీ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మైనార్టీ ఉర్దూ కళాశాల ఏర్పడి ఏడు సంవత్సరాలు దాటిన నేటికీ సొంత భవనం లేక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో కేవలం రెండు గదులలో ఉర్దూ జూనియర్ కళాశాల నడపడం దారుణం అన్నారు. 2018లో నంద్యాల లో ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగింది. నంద్యాల చుట్టుపక్కల పరిసరాలలో మైనార్టీ జనాభా ఎక్కువగా ఉండడంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి హయంలో నంద్యాల పట్టణానికి ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు అయింది. నేడు నంద్యాల చెందిన ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి పదవి ఇవ్వడంతో మైనార్టీ ప్రజలు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ చొరవ చూపి ఉర్దూ జూనియర్ కళాశాలను నంద్యాల నడిబొడ్డున ఉన్న బాలాజీ కాంప్లెక్స్ వక్ఫ్ బోర్డ్ స్థలంలోని మాజీ ఇక్రా పాఠశాలలో ఉర్దూ జూనియర్ కళాశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సొంత భవనం లేక రెండే గదులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నటువంటి మైనార్టీ విద్యార్థులకు శాశ్వత భవనంగా, ఈ భవనాన్ని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉర్దూ జూనియర్ కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్లు తగిన సిబ్బందిని నియమించాలని కోరారు. ఉర్దూ జూనియర్ కళాశాల సొంత భవనం నిర్మించాలని కోరుతూ అతి త్వరలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్య చరణ ప్రకటిస్తాం . కలిసి వచ్చే రాజకీయ పార్టీలు వామపక్ష పార్టీలను ముస్లిం ప్రజా సంఘాలను మరియు ఇతర విద్యార్థి సంఘాల భాగస్వామ్యంతో నంద్యాల్లో ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనం కేటాయించేంతవరకు దశలవారి ఆందోళనలకు పిలుపునిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షాహిద్, జిల్లా నాయకులు మధు కిరణ్,రవి,వంశీ,వినయ్,హరి,నవీన్,నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలను పొలిటికల్‌గా టార్గెట్ చేస్తున్న జగన్.. !

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 07:

షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చీల్చే ఓట్లు తనకు ఎప్పటికైనా మైనస్సే అనుకుంటున్న జగన్ ముందుగా ఆమెను రాజకీయంగా బలహీనం చేసే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ లో ఇప్పటికీ మిగిలి ఉన్న కీలక నేతలకు ఆఫర్లు ఇచ్చి మరీ పార్టీలో చేర్చుకుంటున్నారు. శైలజానాథ్ కు శింగనమల టిక్కెట్ హామీ ఇచ్చి..ఆర్థికంగా కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చి మరీ పార్టీలోకి ఆహ్వానించారని అనంతపురం వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.



చాలా మంది కాంగ్రెస్ నేతలు వైసీపీలోకి వస్తారని ఆ తర్వాత శైలజానాథ్ ప్రకటించారు. ఆ చాలా మంది ఎవరో కానీ.. షర్మిల పై కొంత మంది నేతలు అసంతృప్తిగా ఉన్నారు. వారితో ప్రస్తుతానికి చర్చలు జరుపుతున్నారని చెబుతున్నారు. ఎన్నికలుక ముందు వైసీపీ నుంచి చాలా మంది దళిత నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే కాంగ్రెస్ ను అంటి పెట్టుకుని ఉన్న కొంత మంది సీనియర్లను కూడా సంప్రదిస్తున్నట్లుగా చెబుతున్నారు.

షర్మిలను రాజకీయంగా టార్గెట్ చేయకపోతే ఆమె ముందు ముందు బలం పుంజుకునే అవకాశం ఉందని జగన్ భావిస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లలేకపోవడం.. షర్మిల మాత్రం త్వరగా ప్రజల్లో కలిసిపోతూండటంతో వైసీపీ క్యాడర్ కు సమస్యగానే ఉంది. అయితే శైలజానాథ్ గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి కనీస ప్రభావం చూపించలేకపోయారు. మరి ఆయనను చూసి ఎంత మంది వైసీపీలోకి వస్తారో వేచి చూడాల్సి ఉంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వైసిపిలో నివురుగప్పిన అసమ్మతి నిప్పు

## జగన్ 30 ఏళ్ల అధికార వ్యాఖ్యలు పైపై పూతలే - ప్రజలు ఇప్పడే నమ్మడం కొంచె కష్టమే



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 07:
వైసిసి నుంచి విజయసాయి నిష్క్రమణ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. రాజకీయాల్లో నిబద్ధత ఉండాలంటూ జగన్ వ్యాఖ్యలు చేశారు. మరో 30 ఏల్లు ఇక తమదే అధికారం అని నమ్మిస్తున్నారు. జగన్‌ను ప్రజలు నమ్ముతున్నారనడానికి మరో నాలుగేళ్లు పడుతుంది. అప్పటికి పరిస్థితితులు ఎలా ఉంటాయన్నది చూడాలి. ఈ లోగా అవినీతి కేసులు వెంటాడుతాయి. కాకినాడ పోర్టు విషయంలో జరిగిన అక్రమాల కేసులో విజయసాయిరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కేసుల వల నుంచి తప్పించుకోవడానికే రాజీనామా చేసినట్లుగా క్షేత్రస్థాయిలో ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి, కష్టకాలంలో విడిచిపోతున్నారని, 'పదవులూ ఆస్తులూ మీకూ, కేసులు మాకా?' అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అయినా సరే, విజయసాయి రెడ్డి విషయంలో నాయకులనుంచి కార్యకర్తలవరకూ ఎవరూ సానుభూతి ప్రకటించడం లేదు. వైసిపిలో విజయసాయికన్నా ముందే రాజ్యసభ సభ్యులుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆళ్ల నానీల తర్వాత ఇప్పుడు విజయసాయి రెడ్డి కూడా రాజీనామా చేశారు. ముందు ముగ్గురు రాజీనామాల్లో అంత ప్రత్యేకత ఏమీ లేకపోయినా స్వయం ప్రకటిత జగన్ ఆత్మఅయిన విజయసాయిరెడ్డి రాజీనామా ప్రత్యేకమైనది. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నట్టు ట్వీట్ చేసిన ఆయన, జగన్ కష్టకాలంలో ఉన్నప్పుడు, అది కూడా జగన్ లండన్‌లో ఉన్న సమయంలో హ్యాండ్ ఇచ్చారు. ఇలా ముఖ్యనాయకులు బయటకు వెళ్లిపోవడం వల్ల వైఎస్ఆర్‌సిపి బలహీనపడుతుందా? ఎవరూ రాజీనామా చేసినా? పోతే పోనీ అన్నట్లుగానే వ్యవహారం ఉంది. వైఎస్ఆర్‌సిపి ఏర్పడి దాదాపు 12 ఏళ్లు కావొస్తున్నా.. ఆ పార్టీకి ఓటర్లు ఉన్నారు కానీ, సంస్థాగత నిర్మాణం సరిగా లేదు. 2024 ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత కూడా అధినేత ఏకపక్ష నిర్ణయాలను మానుకోవడం లేదు. నాయకులు రాజీనామా చేసినప్పుడు సయోధ్య చేసే ప్రయత్నాలు కూడా చేయకపోవడం దీనికి నిదర్శనం. వైఎస్ షర్మిల మొదలుకొని, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, విజయసాయి రెడ్డి లాంటి జగన్ ఆప్తులు బయటకెళ్లడం వల్ల వైఎస్ఆర్‌సిపి పనైపోయిందనుకోవడం అపోహ మాత్రమే. ఆప్తులు బయటకు వెళ్లడం వల్ల జగన్ నైతిక స్థైర్యం దెబ్బతింటుందేమోగానీ, పార్టీ దెబ్బతినే అవకాశం లేదు. ప్రాంతీయ పార్టీలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న నాయకులే ముసలం సృష్టించే ప్రయత్నం చేస్తారు. 2019లో టిడిపి ఓడగానే ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు సిఎం రమేశ్, సుజనా చౌదరి, టిజి వెంకటేశ్, గరికపాటి మోహన్ రావు రాజీనామా చేసి, బిజెపిలో చేరారు. వీరు కూడా చంద్రబాబు నాయుడికి అత్యంత సన్నిహితులుగా పేరుపొందినవారే. వీళ్లు పార్టీనుంచి వేరుపడటంవల్ల టిడిపికి కలిగిన నష్టం సున్నా. అ అటు టిడిపి, ఇటు వైఎస్ఆర్‌సిపి కేసుల్లో చిక్కుకోవడంవల్ల బిజెపి ప్రాంతీయ పార్టీల భుజం మీద తుపాకీపెట్టి కాలుస్తోంది. 2019 నుంచి 2024 మధ్య వైసిపి భుజం మీద తుపాకీ పెట్టి టిడిపిని కూల్చాలని ప్రయత్నించిన బిజెపి, ఇప్పుడు టిడిపి భుజం మీద తుపాకీ పెట్టి వైఎస్ఆర్‌సిపిని కూల్చే ప్రయత్నం చేస్తోందని చర్చించుకుంటున్నారు.కానీ, బిజెపి, టిడిపి కలిసి వైఎస్ఆర్‌సిపిని అంతం చేయడం కల్లగానే భావించాలి. మాయల ఫకీర్ ప్రాణం పక్షిలో ఉన్నట్టు? వైఎస్ఆర్‌సిపి భవిష్యత్తు కాంగ్రెస్ మీదే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి ఓటర్లంతా కాంగ్రెస్ ఓటర్లే. కాంగ్రెస్ పార్టీకి గతంలో బలంగా మద్దతిచ్చిన ఎస్‌సి మాల, ముస్లింలు, రెడ్లు, కాపులు, క్రిస్టియన్లు, బ్రాహ్మణులే? ఇప్పుడు వైఎస్ఆర్‌సిపి ప్రధాన ఓటర్లుగా ఉన్నారు. వీళ్లు ఎప్పుడూ టిడిపికి, దానితో కూటమికట్టే పార్టీలకు వ్యతిరేకంగానే ఉంటారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి అకాల మరణం, తెలంగాణ ఉద్యమం కలిసి ఆంధ్రాలో కాంగ్రెస్‌ని పాతాళంలోకి తొక్కాయి. 2014 నాటికి నోటాతో పోటీపడే స్థాయికి పరిస్థితి దిగజారింది. 2014లో నందిగామ ఎన్నికలో వైఎస్ఆర్‌సిపికి 46.9 శాతం ఓట్లు రాగా, కాంగ్రెస్‌కి 1.3 శాతం ఓట్లు వచ్చాయి. అక్కడి నుంచి గెలిచిన టిడిపి అభ్యర్థి తంగిరాల ప్రభాకర్ రావు మరణించడంతో వెంటనే ఉప ఎన్నిక వచ్చింది. ఆ ఉప ఎన్నికలో వైఎస్ఆర్‌సిపి పోటీనుంచి తప్పుకోవడంతో వైఎస్ఆర్‌సిపి ఓట్లు బదిలీ అయ్యి 19.5? ఓట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. 2015లో తిరుపతిలో జరిగిన ఉప ఎన్నికలో కూడా వైఎస్ఆర్‌సిపి పోటీనుంచి తప్పుకోవడంతో ఆ ఓట్లన్ని కాంగ్రెస్‌కి బదిలీ అయ్యాయి. ఆంధప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పెరిగినప్పుడు మాత్రమే జగన్ ఆందోళన చెందాలి గానీ, విజయసాయిరెడ్డి లాంటి నాయకులు వెళ్లిపోయినప్పుడు కాదు. ఆర్థిక వనరులు సమకూర్చేవారు, లాబీయింగ్ చేసేవారు ఏ పార్టీకయినా అవసరమే. కానీ వాళ్లను తెర వెనుకకే పరిమితం చేయాలి తప్ప బడా లీడర్లుగా ప్రమోట్ చేయొద్దు. అధ్యక్షుడు అందర్నీ సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటున్నారు అనే భావన కలిగించడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతుంది.ఏనాడు ప్రత్యేక్ష ఎన్నికల్లో గెలవని సాయి రెడ్డి వల్ల ఒక్క ఓటు కూడా రాదు. ఆయన ఒక అవినీతిపరుడు అనేది మిడిల్ క్లాస్ ప్రజల్లో ఒక అభిప్రాయంగా ఉంది. ప్రజల్లో సానుకూల ఇమేజ్ తెచ్చుకోవాలని సాయిరెడ్డి ఏనాడూ ప్రయత్నించలేదు. సాయిరెడ్డితో పాటు కొడలి నాని, అంబటి రాంబాబు, రోజా, జోగి రమేశ్ వంటి నాయకుల దిగజారుడు భాషతో పార్టీకి నష్టం జరిగింది.

# వ్యవసాయరంగం బలోపేతంతోనే ఆర్థికాభివృద్ధి

**దిగుమతులను తగ్గించి..స్వయం సమృద్ధి సాధించాలి**

**వ్యవసాయాధారిత పరిశ్రమలకు ఊతమివ్వాలి**

న్యూఢిల్లీఫిబ్రవరి **07** ఆంధ్ర ప్రగతి
వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయలేనంత కాలం దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశంలో సమజవనరులు ఉన్నా, ఇంకా దిగుబడులపై ఆధారపడుతున్నాం. వంటనూనెలు, పప్పుల దిగుమతులపై పునరాలోచన చేయాలి. సొంతంగా ఆహారధాన్యాలను ఉత్పతత్ఇ చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలి. కార్పోరేట్లకు ఇస్తున్న రాయితీలను రైతులకు కూడా వర్తింపచేసి పంటలను పండించుకునే దిశగా అడుగులు వేయాలి. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. నదుల అనుసంధానం జరగడం లేదు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింత లు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.



అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధించాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు.

# మహాశివరాత్రికి శ్రీశైలం ముస్తాబు

## ఏర్పాటు పూర్తి చేస్తున్న అధికారులు



హైదరాబాద్,ఫిబ్రవరి **07** ఆంధ్ర ప్రగతి మహాశివరాత్రికి శ్రీశైలం అవుతోంది. ప్రతీ ఏటా శివరాత్రి వేళ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తారనే అంచనాలతో ఏర్పాట్ల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి మార్చి1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, తెలంగాణ టూరిజం శ్రీశైలం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేస్తోంది. ఈ నెల 26న మహా శివరాత్రి. ప్రముఖ క్షేత్ర శ్రీశైలంలో ఈ నెల 19 నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైలానికి తరలి రానున్నారు. దీంతో, భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. తెలంగాణ టూరిజం శాఖ తాజాగా శ్రీశైలం వంటి ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. రెండు రోజుల పాటు సాగే యాత్ర కోసం పెద్దలకు రూ 2,999 తో, అదే విధంగా పెద్దలకు రూ 2,392 విలువ చేసే ప్యాకేజీలను వెల్లడించింది. శ్రీశైలం యాత్ర ప్రత్యేకంగా రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు. నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు, పిల్లలకు రూ 1,600 గా ఖరారు చేసారు. రెండు రోజులు వసతి సౌకర్యం కల్పించారు. ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. టూర్ లో భాగంగా మధ్యలో సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హెూటల్‌కు తీసుకెళ్తారు. శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారుజామున చేసుకునే విధంగా ప్లాన్ చేసారు. రోప్‌వే (పాతాళ-గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శనకు అవకాశం కల్పించనున్నారు. సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం ఉంటుంది.

# కుంభమేళాలో మరో అగ్ని ప్రమాదం



న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతి మహా కుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. కుంభమేళాలో వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంలో ఇలాంటి ఘటనలు టెన్షన్ కలిగిస్తున్నాయి. మౌని అమావాస్య సందర్భంగా జనవరి 29వ తేదీన కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఆ ఘటనలో 30కి పైగా మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 60 మంది గాయపడ్డారని సమాచారం. తాజాగా శంకరాచార్య మార్గంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కుంభమేళా మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం ఇది నాలుగోసారి. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాల కోసం కోట్లలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియాలో నెటిజన్స్ కోరుతున్నారు.

# అమెరికాలోనూ ఉద్యోగుల కోత

**ట్రంప్ చర్యలతో**

**స్వదేశంలోనూ వ్యతిరేకత**

వాషింగ్టన్,ఫిబ్రవరి **07**ఆంధ్ర ప్రగతి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ'లో ఏకంగా 9,700లకు పైగా ఉద్యోగాలు తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట..! మిగతా 9700 మందికి త్వరలోనే



ఉద్వాసన పలకనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, దీనిపై అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఎయిడ్ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ సంస్థలో వందలాది మంది ఉద్యోగులను సెలవుపై పంపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఎయిడ్‌ను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. సీసీపైనా ఆంక్షలు.. మరోవైపు, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనా ట్రంప్ ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తాజాగా ఆయన సంతకం చేశారు. అమెరికా, దాని మిత్రదేశం ఇజ్రాయెల్ లక్ష్యంగా నిరాధార దర్యాప్తులు చేపడుతోందని ఈ సందర్భంగా అధ్యక్షుడు దుయ్యబట్టారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూపై అరెస్టు వారెంట్ జారీ చేసి అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు తన అధికారాలను దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. ఆంక్షల నేపథ్యంలో ఐసీసీ అధికారులు అమెరికాలో ప్రవేశించకుండా వారిపై నిషేధాజ్ఞలు అమలవుతాయి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# సమంత చాలా దురదుష్టవంతురాలు : శోభిత

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం గీత ఆర్ట్స్ బ్యానరులో అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో నిర్మించిన తండేల్ సినిమా థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ సినిమా గురించి అక్కినేని కొత్త కోడలు శోభిత ధూళిపాళ సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టింది. ఈ సినిమా కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, థియేటర్లలో ఈ సినిమా కచ్చితంగా చూస్తానని చెప్పింది. నాగచైతన్య-సాయిపల్లవి ప్రేమకథను వెండితెరపై చూసి ఆస్వాదిస్తానని ఆ పోస్ట్ లో పేర్కొంది. ఈ సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు నాగచైతన్య తండేల్ పైనే దృష్టి పెట్టారని, ఇప్పటివరకు తాను నాగచైతన్యను గడ్డంతో చూసి విసుగెత్తిందని, ఇకనైనా గడ్డం తీయి సామీ.. నీ ముఖం దర్శనం చేసుకుంటాను అంటూ రాసుకొచ్చింది. తేండల్ చిత్రంలోని అసాధారణమైన ప్రేమ కథను అందరూ చూసేవారు తాను ఎదురుచూడని, విడుదల రోజే చూసేస్తానని చెప్పింది. అయితే ఒకనొక సందర్భంలో సమంత చాలా దురదృష్టవంతురాలు అని శోభిత చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. వివాహమై రెండు నెలలవుతోంది. కొత్త కోడలుగా అక్కినేని కుటంబంలో మంచిపేరు తెచ్చుకుంది. వివాహమైన తర్వాత ఇటీవలే తొలిసారిగా ఈ జంట బయట దర్శనమిచ్చింది. నాగచైతన్య-శోభిత చాలా సంతోషంగా ఉన్నారని దీన్నిబట్టి అర్థమవుతోందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అక్కినేని లాంటి పెద్ద కుటుబంలోకి కోడలిగా అవకాశం వస్తే సమంత చాలా దురదృష్టవంతురాలై దాన్ని పోగొట్టుకుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేశమైనప్పటికీ శోభిత ధూళిపాళ చాలా అదృష్టవంతురాలంటున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అల్లు అర్జున్ హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అభిమానులు భారీ స్థాయిలో వస్తే తొక్కిసలాట జరుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదంటున్నారు.

# ఇక తెరపైకి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ



మోక్షజ్ఞ

నందమూరి బాలకృష్ణ వరుసగా సినిమాలు చేస్తూనే మొన్నటివరకు అన్ స్టాపబుల్ షో చేశారు. దీంతోపాటు తన తనయుడు మోక్షజ్ఞను వెండితెరకు పరిచయం చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఉన్న బాలయ్య తన కొడుకును స్టార్ హీరోగా తీర్చిదిద్దాలంటే తొలి సినిమాగా ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనే యోచనలో ఉన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నంలో వర్మ ప్రశాంత్ వర్మతో సినిమా అని వార్తలు వచ్చినప్పటికీ అతను డబ్బులు భారీగా డిమాండ్ చేశాడని, తన అసిస్టెంట్ తో సినిమా చేయిస్తానని, తాను దర్శకత్వం వహించనని, కథను మాత్రమే ఇస్తానని... ఇలా అనేక రకాలుగా వ్యవహరించడంతో అతనిపై బాలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి రెండు పీకినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సినిమాకు సంబంధించిన అప్ డేట్ తాజాగా వచ్చింది. ప్రీ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తిచేసుకొని త్వరలోనే సెట్స్ పైకి అడుగుపెట్టబోతోంది. ప్రశాంత్ వర్మ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని దర్శకత్వం వహించనున్నారని, బాలయ్య తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడాలనే ప్రయత్నాల్లో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు నిర్మాత ఎవరు అనేది ఇంకా ఖరారు కాలేదు. ఆమె అయితే మోక్షజ్ఞ సరసన బాగుంటుందంటున్నారు మోక్షజ్ఞ సరసన హీరోయిన్ గా శ్రీలీల నటిస్తుందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే శ్రీలీల వద్దని, మీనాక్షి చౌదరి అయితే బాగుంటుందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. గోట్, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో బ్లాక్ బస్టర్లను అందుకుందని, తను మోక్షజ్ఞ సరసన హీరోయిన్ అయితే వీరిద్దరి కాంబినేషన్ అదిరిపోతుందని అంటున్నారు. దీనికి సంబంధించిన ఓ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది. చాలామంది అభిమానులు మాత్రం హీరోయిన్ గా మీనాక్షి చౌదరినే ఖరారు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సినిమా తర్వాత రెండో సినిమాను కూడా బాలయ్య సిద్ధం చేసివుంచారు. అయితే దర్శకుడెవరనేది ఖరారు కాలేదు. వెంకీ అట్లూరి లేదంటే మాస్ సినిమా చేయించాలనుకుంటే బోయపాటి శ్రీనుతో చేయించే అవకాశం ఉందంటున్నారు.

# అందాలతో మంత్రముగ్ధులను చేస్తున్న మాళవిక శర్మ



మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది.మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభిమానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది. లోపల్ బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మాళవిక శర్మ బ్రాలెస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



# పెళ్లి చేసుకోకండి : థమన్



ఇప్పుడే సినిమాకు విన్నా.. సంగీత దర్శకుడు తమన్ పేరే వినబడుతోంది. మ్యాగ్జిమమ్ స్టార్ హీరోలందరి చిత్రాలకు తమన్ వాయిస్తున్నాడు. అంత బిజీగా ఉన్నా కూడా ఎప్పుడూ వర్క్ టెన్షన్‌ని తన ఫేస్‌లో కనబడనివ్వకుండా.. నవ్వుతూ ఉండే తమన్ తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో లైఫ్ స్టైల్, స్ట్రెస్ గురించి మాట్లాడాడు. అలాగే నేటి తరం గురించి మాట్లాడుతూ.. సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. తమన్ మాట్లాడుతూ.. 'ఇప్పుడు అమ్మాయిలు ఇండిపెండెట్ అయ్యారు.. ఒకరి మీద వాళ్లు బతకాలని అనుకోవడం లేదు.. సోషల్ మీడియా ప్రభావం ఎక్కువైంది.. ఇన్‌స్టాగ్రాం వాడకం ఎక్కువైంది.. జనాల మైండ్ సెట్ మారింది.. కలిసి ఉండే ఆలోచనాధోరణి మారిపోయింది.. పెళ్లి చేసుకున్నా కూడా వెంటనే విడిపోతోన్నారు.. అందుకే నేను ఈ పెళ్లిళ్లు ఇప్పుడు వేస్ట్ అంటున్నాను.. నన్ను ఎవరైనా సలహా అడిగితే మాత్రం పెళ్లి వద్దు అనే అంటాను' అని చెప్పుకొచ్చాడు.మరోవైపు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి క్యాంపులకు తల సేమియా వ్యాధి గ్రస్తుల చికిత్స కోసం తమన్ ఫండ్ రైజింగ్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 15న విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో తమన్ మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించనున్నాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "లైఫ్ లో దేన్నైనా నిలబెట్టవచ్చు. ట్రస్ట్ ను నిలబెట్టడం చాలా కష్టం. ఎన్టీఆర్ గారు చంద్రబాబు గారు ఎంతోమందికి స్ఫూర్తివంతులు. వారు స్థాపించిన ట్రస్ట్ కార్యక్రమంలో నేను పార్టిసిపేట్ చేయడం గర్వంగా ఉంది. చంద్రబాబు నాయుడు గారి చేసిన అభివృద్ధి ఏంటో మనం చూశాం. ఫిబ్రవరి 15న విజయవాడ లో జరిగే ఈవెంట్ లో ఎన్టీఆర్ గారి ఉత్తమ పాటలు ఉంటాయి. మా టీమ్ మెంబర్స్ ప్రిపేర్ అవుతున్నాం" అని తమన్ అన్నారు.



# ప్రధాని మోదీని కలిసిన అక్కినేని కుటుంబం

అక్కినేని కుటుంబం ప్రధాని నరేంద్ర మోదీని కలిసింది. ప్రధానిని కలవడానికి నాగార్జున, అమల, కొత్త జంట నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంట్‌కు వెళ్లారు. ఈ భేటీలో వారు అక్కినేని బయోగ్రఫీపై వస్తున్న పుస్తకం గురించి చర్చించినట్లు సమాచారం. అటు, అక్కినేని కుటుంబం పార్లమెంట్ కు కూడా వెళ్లింది. వారు పార్లమెంటులో దిగిన ఫొటోలు బయటకు రావడంతో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా అవుతున్నాయి. ఇక ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఇటీవల దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. భారతీయ సినిమాకు ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు. దాంతో అక్కినేని ఫ్యామిలీ సోషల్ మీడియా వేదికగా మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే.



# బాలకృష్ణను సత్కరించిన తెలుగు సినీ ప్రముఖులు



50 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో కొనసాగుతూ... ఓవైపు ఎమ్మెల్యేగా, మరోవైపు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్ సేవలందిస్తున్న బాలకృష్ణకు భారత ప్రభుత్వం 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బాలకృష్ణ నివాసానికి వెళ్లిన సినీ ప్రముఖులు ఆయనకు అభినందలను తెలిపారు. ఇండస్ట్రీకి చెందిన 10 అసోసియేషన్లు, యూనియన్ల నేతలు బాలయ్యను కలిసి సత్కరించారు.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, ట్రెజరర్ తుమ్మల ప్రసన్న కుమార్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్, 'మా' వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్, సెక్రటరీ అమ్మిరాజు, ట్రెజరర్ వి.సురేశ్ తో పాటు తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్, తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్, తెలుగు సినీ, టీవీ జూనియర్ ఆర్టిస్ట్స్ యూనియన్, తెలుగు సినీ, టీవీ అవుట్ డోర్ యూనిట్, తెలుగు సినీ స్టంట్ డైరెక్టర్స్ అండ్ స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్ నేతలు బాలయ్యను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సినీ నటుడిగానే కాకుండా పరిశ్రమకు, సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా బాలయ్యకు ఈ పురస్కారం దక్కడం గర్వంగా ఉందని చెప్పారు. బాలయ్య మాట్లాడుతూ... ఈ పురస్కారం తనకు, తమ కుటుంబానికే కాకుండా తెలుగు సినీ పరిశ్రమకు వచ్చిన గౌరవమని అన్నారు. పద్మభూషణ్ తన బాధ్యతను మరింత పెంచిందని చెప్పారు.